సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 14 అక్టోబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 238

## మిస్టర్ సునీల్ కుమార్...

# సిఐడి చీఫ్‌వా... వీధిరౌడీవా?



- దారపునేని నరేంద్రపై... సునీల్ కుమార్ కస్టోడియల్ టార్చర్!
- జగన్ రెడ్డి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా సిఐడి చీఫ్ వికృతచేష్టలు
- గుంజీలు తీయించి... మోకాళ్లపై నిలబెట్టి... రాత్రంతా చిత్రహింసలు
- ముసుగులు ధరించి దండుపాళ్యం బ్యాచ్‌ను తలపించిన సునీల్ టీమ్

4



## అర్ధరాత్రి మొదలు ఉదయం 5.30వరకు కొడుతూనే ఉన్నారు!

"విచారణ పేరుతో మఫ్టీలో ఉన్న అయిదుగురు సిఐడి పోలీసులు నన్ను అర్ధరాత్రి నుంచి ఉదయం 5.30గంటల వరకు కొట్టారు... జెండూబామ్ రాసి మరీ కొట్టారు... దెబ్బలు బయటకు కన్పించకుండా చిత్రహింసలకు గురిచేశారు."

- జడ్జి ఎదుట కన్నీరు మున్నీరైన దారపునేని నరేంద్ర

4

బిసిల అడ్డా ఉత్తరాంధ్రలో...

## మీ పెత్తనమేంటి సాయిరెడ్డీ?

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనురాధ



6

సొంతవాళ్లు కోట్లు దోచుకున్నా

## పట్టించుకోరా జగన్ రెడ్డీ?

మాజీమంత్రి బండారు సూటిప్రశ్న



9

తల్లిని ఓడించారనే కక్షతోనే


## విశాఖపై జగన్‌రెడ్డి పగ

తెలుగు మహిళ రాష్ట్రఅధ్యక్షురాలు అనిత



8

# మహాపురుషుడి మైలురాళ్లు



## పోర్టుల నిర్మాణం

కాకినాడ, మచిలీపట్నం, నెల్లూరు ప్రాంతాలలో పోర్టుల నిర్మాణానికి సానుకూలతల పై అధ్యయనం చేయించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్




## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### మధ్యాహ్న భోజన పథకం - డ్వాక్రా సంఘాలు

2 జనవరి 2003లో మధ్యాహ్న భోజన పథకంలో 53,156 డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసి వారికి ఆదాయం కల్పించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


రైతన్నల సంక్షేమం,
కార్మిక సోదరుల అభ్యున్నతి,
ఆడపడుచుల
అభ్యుదయం...
ఇదే స్వాతంత్ర్యానికి
నిర్వచనం.
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : తెలంగాణలో తొలగించిన 32 బీసీ కులాలను తిరిగి చేర్పిస్తాం
114
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
తెలంగాణలోని ఏపీ ఆస్తులు కేసీఆర్‌కు దారాదత్తం... బీసీ కులాల గురించి పట్టించుకోలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# మిస్టర్ సునీల్ కుమార్... సిఐడి చీఫ్ వా... వీధిరౌడీవా?

- దారపునేని నరేంద్రపై... సునీల్ కుమార్ కస్టోడియల్ టార్చర్!
- జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా సిఐడి చీఫ్ వికృతచేష్టలు
- గుంజీలు తీయించి... మోకాళ్లపై నిలబెట్టి... రాత్రంతా చిత్రహింసలు
- ముసుగులు ధరించి దండుపాళ్యం బ్యాచ్‌ను తలపించిన సునీల్ టీమ్
- తెలుగుదేశం పార్టీ సీరియస్... న్యాయపరమైన చర్యలకు సమాయత్తం



(చైతన్యరథం ప్రత్యేకప్రతినిధి - అమరావతి)

ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తొత్తుగా మారిన సిఐడి చీఫ్ సునీల్ కుమార్ సాధారణ కానిస్టేబుల్ కంటే హీనస్థితికి దిగజారారు. ముఖ్యమంత్రి కళ్లలో ఆనందం చూసేందుకు గతంలో ఎన్నడూ ఏ పోలీసు అధికారి చేయని విధంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రపై కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. సిఐడి చీఫ్ సునీల్ కుమార్ తోపాటు మరో నలుగురు సిఐడి పోలీసులు ముసుగులు ధరించి నరేంద్రను తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. అర్థరాత్రి నుంచి ఉదయం 5గంటలకు వరకు నరేంద్రను చిత్రహింసలకు చేశారు. దెబ్బలు బయటకు కనిపించకుండా కొట్టారని దారపనేని నరేంద్ర కన్నీళ్ల పర్యంతమయ్యారు. నరేంద్రను గుంజీలు తీయించి ఒంటికాలితో నడిపించి సిఐడి చీఫ్ సునీల్ రాక్షసానందాన్ని పొందారు. గతంలో ఎంపి రఘురామ కృష్ణంరాజు వ్యవహారంలో కూడా సునీల్ కుమార్ ఇదేవిధంగా వ్యవహరించారు. ఈ విషయం సుప్రీంకోర్టువరకు వెళ్లి మెడకు ఉచ్చు బిగుసుకునే పరిస్థితులు నెలకొనడంతో ఈసారి సిఐడి చీఫ్ సునీల్ కుమార్ రూటు మార్చారు. నరేంద్రను పైకి కనపడని విధంగా కముకుదెబ్బలతో చిత్రహింసలకు గురిచేశారు. తెలుగుదేశం పార్టీ నేతలే టార్గెట్ గా భౌతిక దాడులకు పాల్పడుతున్న సిఐడి చీఫ్ సునీల్ కుమార్ తో సహా ఇందులో పాలుపంచుకున్న పోలీసు అధికారులపై న్యాయపరమైన చర్యలకు తెలుగుదేశం పార్టీ సమాయత్తమవుతోంది.

# అర్థరాత్రి మొదలు ఉదయం 5.30వరకు కొడుతూనే ఉన్నారు!

- జెండూబామ్ రాసి మరీ కొట్టారు
- జడ్జి ఎదుట కన్నీరు మున్నీరైన దారపునేని నరేంద్ర
- వైద్యపరీక్షల కోసం జిజిహెచ్‌కు రిఫర్ చేసిన న్యాయమూర్తి



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అర్థరాత్రి మొదలు ఉదయం 5.30వరకు కొడుతూనే ఉన్నారు! "విచారణ పేరుతో మఫ్టీలో ఉన్న అయిదుగురు సిఐడి పోలీసులు నన్ను అర్థరాత్రి నుంచి ఉదయం 5.30గంటల వరకు కొట్టారు... జెండూబామ్ రాసి మరీ కొట్టారు... దెబ్బలు బయటకు కన్పించకుండా చిత్రహింసలకు గురి చేశారు" అని తెలుగుదేశంపార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర జడ్జి ఎదుట కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం రాత్రంతా నరేంద్రను తీవ్రంగా హింసించిన సిఐడి పోలీసులు గురువారం ఉదయం నుంచి సాయంత్రం గుంటూరులో వివిధ పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతూ కోర్టు సమయం అయ్యే వరకు కాలయాపన చేశారు. రాత్రి 7.30గంటలకు జడ్జి ఇంటి వద్ద నరేంద్రను సిఐడి పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నరేంద్ర వాంగ్మూలాన్ని జడ్జి రికార్డు చేశారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న న్యాయమూర్తి నరేంద్రను వైద్యపరీక్షల నిమిత్తం జిజిహెచ్‌కి తరలించాల్సిందిగా ఆదేశించారు.రాత్రి 9.30 గంటలప్రాంతంలో జడ్జి ఆదేశాలమేరకు పోలీసులు నరేంద్రను గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలిం చారు.

## జడ్జి నివాసం ఎదుట టిడిపి శ్రేణుల ఆందోళన

దారపునేని నరేంద్రను సిఐడి పోలీసులు విచారణ పేరుతో హింసించడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం రాత్రి గుంటూరులోని సిఐడి కోర్టు జడ్జి నివాసం ఎదుట ధర్నా నిర్వహించారు. నరేంద్రపై భౌతికదాడికి పాల్పడిన సిఐడి అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.


## రాత్రంతా నరకం చూపించారు!

నరేంద్రను వైద్యపరీక్షల నిమిత్తం గుంటూరు జిజిహెచ్ కు రిఫర్ చేసిన తర్వాత న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు మాట్లాడుతూ... సిఐడి పోలీసులు నరేంద్రను చిత్రహింసలకు గురిచేశారు... దెబ్బలు కనపడకుండా నరకం చూపించారు...ఆయనపై అదనంగా సాక్ష్యాన్ని తారుమారు చేయడానికి ప్రయత్నించారంటూ 201 (2) సెక్షన్ ను అదనంగా చేర్చారని తెలిపారు. గతంలో రఘురామకృష్ణంరాజు నడవలేని పరిస్థితుల్లో గుంటూరు జిజిహెచ్ కు వెళ్లినా తప్పుడు రిపోర్టులు ఇచ్చారు... నరేంద్ర వైద్యపరీక్షల నివేదికకు కూడా అంతకు మించి వస్తుందని ఆశించలేమని అన్నారు. ఇదే విషయాన్ని తాము జడ్జికి చెప్పగా, జిజిహెచ్ వైద్యుల నివేదిక వచ్చాక తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని కోటేశ్వరరావు పేర్కొన్నారు.



# సిఐడిని జగన్ జేబు సంస్థగా మార్చిన సునీల్‌కుమార్

- నరేంద్ర అరెస్టు విషయంలో సిఐడి ప్రకటన అబద్ధాల పుట్ట
- ఎడిజి సునీల్ కుమార్‌ను ఆ పోస్టు నుంచి తొలగించాలి
- నిప్పులు చెరిగిన అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి: ఎపి సిఐడి చీఫ్, అడిషనల్ డిజీ సునీల్ కుమార్‌ను ఆ పోస్టునుంచి వెంటనే తొల గించి...సిఐడి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశా రు. సిఐడి విభాగాన్ని జగన్ జేబు సంస్థగా మార్చి రాజకీయ వేధింపులు, దాడులకు వాడుతున్న సునీల్ కుమార్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి మీడియా కో ఆర్డినేటర్ నరేంద్ర అరె స్టుపై సిఐడి ప్రకటన అబద్దాల పుట్ట అని చంద్రబాబు మండిపడ్డారు. ఎయిర్ పోర్ట్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న బంగారం దొరికింది వాస్తవం కాదా...దానిపై సోషల్ మీడియా పోస్టును పార్వర్డ్ చేస్తే రాత్రికి రాత్రి అరెస్టు చేయడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ఇదే కేసులో జర్నలిస్ట్ అంకబాబును అరెస్టు చేస్తే.. అది అక్రమమని కోర్టు చెప్పినా...ఇప్పుడు అదే కేసలో నరేంద్రను అరెస్టు చేయడం నిబంధనలు ఉల్లం ఘించడం కాదా అని ప్రశ్నించారు. 41ఎ నోటీసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సిఐడి కస్టడీ లో నరేంద్రను దారుణంగా హింసించారని...ఇంత దారుణాలకు ఒడిగడుతున్న అధికారులు రేపు అనేది ఉంటుందని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. నరేంద్ర ను టార్చర్ పెట్టిన పోలీసులు తగిన మూల్యం చెల్లిం చుకోకతప్పదని చంద్రబాబునాయుడు హెచ్చరించారు.

# అడిషనల్ డీజీ సునీల్ కుమార్‌ను రీకాల్ చేయాలి

- విచారణ పేరుతో కొట్టే అధికారం ఎవరిచ్చారు?
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 13: తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రను సిఐడి పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా రాత్రంతా స్టేషన్ లో నిర్బంధించి అత్యంత పాశవికంగా టార్చర్ కు గురిచేయడం ఆటవికమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తొత్తుగా మారి తెలుగుదేశం నేతలను టార్గెట్ చేసి తప్పుడు కేసులు బనాయిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్న సిఐడి చీఫ్ సునీల్ కుమార్ ను తక్షణమే రీకాల్ చేయాలి. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయనపై క్రిమినల్ కేసు నమోదుచేయాలి. సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేశారంటున్న పోలీసులు 41ఎ నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి వేళ ఎలా అరెస్టు చేస్తారు? కోర్టులు పదేపదే చీవాట్లు పెడుతున్నా సిఐడి వైఖరిలో మార్పు రావడం లేదు. విచారణ పేరుతో కొట్టేహక్కు సిఐడికి ఎవరిచ్చారు? సునీల్ కుమార్ నేతృత్వంలో సిఐడి పోలీసులు బందిపోట్లమాదిరిగా వ్యవహరిస్తున్నారు. సునీల్ కుమార్ తో సహా టిడిపి నేతలను వేధించిన వారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తిలేదు. కోర్టుకీడ్చి వారి సంగతి తేల్చేదాకా వదలబోమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### రాజకీయం కోసం

## కుటుంబ సభ్యులను సైతం అమ్మేసేరకం కొడాలి నాని

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా**



విజయవాడ: కొడాలి నాని తిన్నింటి వాసాలు లెక్కపెట్టే పిచ్చికుక్క... రాజకీయ ప్రయోజనాల కోసం కుటుంబసభ్యులను కూడా అమ్మేసే రకమని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. విజయవాడలో బోండా ఉమ విలేకరులతో మాట్లాడుతూ... కొడాలి నాని విశ్వాస ఘాతకుడు, హరికృష్ణ దగ్గర చెప్పులు తుడుస్తూ, కాఫీ కప్పులు కడిగిన చరిత్ర కొడాలి నానిది. హరికృష్ణ, జూనియ ర్ ఎన్టీఆర్ మధ్య చిచ్చుపెట్టి కుటుంబాన్ని విడ దీసిన ద్రోహి కొడాలి నాని అని దుయ్యబట్టారు. జగన్ పదవి నుంచి దిగిపోగానే ఇలాంటి విమర్శ లు తిరిగి ఆయనపై కొడాలి నాని చేయడం ఖాయ మని బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

### కేసుల ఉపసంహరణ జిఓలు

## రద్దుచేసుకున్న ప్రభుత్వం

**విధిలేని పరిస్థితుల్లో హైకోర్టులో ప్రమాణపత్రం**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 13: ప్రజా ప్రతినిధులపై కేసులు ఎత్తివేస్తూ ఇచ్చిన జీవో ఉపసంహరణ జీవోలు ఉపసంహరించుకున్నట్లు ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన ప్రమాణ పత్రంలో పేర్కొంది. ప్రజా ప్రతినిధులపై కేసుల ఉపసంహరణపై హైకోర్టులో సీనియర్ జర్నలిస్టు చెవుల కృష్ణాంజనేయులు సమర్పించిన పిల్‌పై గురువారం విచారణ జరిగింది. కేసులు ఎత్తివేస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు అనుమతి లేకుండా ఎలా ఉపసంహరిస్తారని గతంలో ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వం తరపున ప్రమాణ పత్రం దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలమేరకు గత జీవోలను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలపడంతో వ్యాజ్యాన్ని మూసివేశారు. పిటిషనర్ తరుపున ప్రముఖ న్యాయవాది శ్రవణ్ కుమార్ వాదనలు విన్పించారు. విధిలేని పరిస్థితుల్లో కేసులను ఉపసంహరించుకుంటున్న ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

### ఎపి సిఐడికి మరోమారు

## హైకోర్టు మొట్టికాయలు

**డీజీపీ, సిఐడి ఎడిజి, సిఐలకు నోటీసులు**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 13: ఏపీ సీఐడీ తీరుపై హైకోర్టు కన్నెర్ర జేసింది. సెర్చ్ వారెంట్ లేకుండా తమ ఇంట్లోకి ఎలా వస్తారని.. పిల్లల్ని ఎలా విచారిస్తారంటూ విజయ్ భార్య సువర్ణ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండువారాల్లో వివరణ ఇవ్వాల్సిందిగా హైకోర్టు... ఎపి డీజీపీ, ఏడీజీ, సీఐ పెద్దిరాజుకు నోటీసులు జారీచేసింది. సరైన సమాధానం లేకపోతే తదుపరి చర్యలు తప్పవని ఏపీ హైకోర్టు స్పష్టంచేసింది.

# బీసీల అడ్డా ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి పెత్తనం ఏంటి?

- పేనుకు పెత్తనమిస్తే తలగొరికినట్లు ఉత్తరాంధ్రను దోచేసిన ఏ2
- కూతురు ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- చంద్రబాబు హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి
- వైసీపీ పాలనలో ఇబ్బంది పడని కులం ఏదైనా ఉందా?
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ



అమరావతి, అక్టోబరు 13(చైతన్యరథం): బీసీలు అధికంగా ఉన్న ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి పెత్తనం ఏంటని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. పేనుకు పెత్తనం ఇస్తే తల గొరికినట్లు ఏ2 విజయసాయిరెడ్డికి పెత్తనమిస్తే ఉత్తరాంధ్రను దోచేశాడని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... విశాఖలో విజయసాయిరెడ్డి దందాలు బయటకు రాకుండా ఉండేందుకు కమ్మ కులాన్ని తిడుతున్నారు. గుణం లేని వాడే కులం గొడుగు పడతాడు. చార్టెట్ అకౌంటెంట్‌గా ఉన్న విజయసాయిరెడ్డి వైఎస్ కుటుంబం పంచన చేరి దొంగ లెక్కలు రాశారు. జగన్‌రెడ్డితో కలిసి 16 నెలలు చిప్పకూడుతిన్నారు. రాజ్యసభ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉత్తరాంధ్రలోని ప్రజల ఆస్తులు, భూములు దోచేస్తున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన బీసీ నాయకుడు అచ్చెన్నాయుడుని టీడీపీ రాష్ట్రఅధ్యక్షునిగా చేస్తే, బీసీలు అధికంగా ఉన్న ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్‌చార్జిలుగా విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను జగన్‌రెడ్డి నియమించారు. సాయిరెడ్డి తన కూతురు, అల్లుడిని అడ్డం పెట్టుకుని ఉత్తరాంధ్రను దోచేస్తున్నారు. భూకబ్జాలు చేస్తూ నాకేం సంబంధం లేదంటూ అమాయకుడిలా మాట్లాడటం సిగ్గుచేటు. విజయసాయిరెడ్డి మాటలు సొంతపార్టీ నేతలు కూడా నమ్మే పరిస్థితిలేదు. వివేక హత్యపై ఉదయం గుండెపోటన్నారు. సాయంత్రం హత్య అన్నారు. హెూదా, విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంలో కూడా ఉదయం ఒక మాట, సాయంత్రం మరోమాట మాట్లాడిన వ్యక్తి విజయసాయిరెడ్డి. తన కుమార్తె ఆస్తులతో తనకేం సంబంధమన్న విజయసాయి రాష్ట్రంలో ఎవరు భూములు కొన్నా చంద్రబాబు బధువులవని ఎలా మాట్లాడతాడు?

## విజయసాయి కూతురు ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

గతంలో విశాఖలో విజయసాయిరెడ్డి కూతురు కొన్న భూములు, ఆస్తులెన్ని? ఈ మూడేళ్లలో కొన్నవి ఎన్ని? శ్వేతపత్రం విడుదల చేయగలరా? అమరావతిలో కమ్మ వాళ్లున్నారంటున్నారు, బీసీల అడ్డా అయిన ఉత్తరాంధ్రలో కూడా కమ్మ వాళ్లున్నారని సిగ్గులేకుండా విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నారు. గుణం లేనివాడే కులం గొడుగుపడతాడు. వైసీపీ పాలనలో ఇబ్బంది పడని కులం ఏదైనా ఉందా? రాజులు, కాపులు, దళితులు, బీసీలు అన్ని కులాల్ని ఆర్థికంగా, రాజకీయంగా అణగ ద్రొక్కుతున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్‌రెడ్డిని నియమించేందుకు గంగరాజును వెల్లగొట్టారు. ఎంపీ రఘు రామరాజుపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారు. కాపు నేత, మాజీ మంత్రి నారాయణపై అక్రమ కేసులు పెట్టారు. బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. రిజర్వేషన్లు తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 1600 మంది బీసీలకు పదవులు లేకుండా చేశారు. ప్రకాశం జిల్లాలో బీసీ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. దళిత డాక్టర్ సుధాకర్‌ని మానసికంగా హింసించి చంపారు. చివరకు రెడ్లు కూడా జగన్ రెడ్డిని అసహ్యించుకుంటున్నారు.

## విజయసాయి భూదందాపై చర్చకు సిద్ధమా?

తనకుమార్తె ఆస్తులతో తనకేం సంబంధమన్న విజయసాయి రాష్ట్రంలో ఎవరు భూములుకొన్నా చంద్రబాబు బధువులవని ఎలా మాట్లాడతాడు? కార్తీ కవనం, అనకాలపల్లిలో 400ఎకరాల లేఅవుట్ దందా, హైగ్రీవా రియల్ ఎస్టేట్,బే పార్క్ ఎలా ఆక్రమించారో, దసపల్లా భూముల దందా,భోగాపురం సహా అన్ని దందాలపై చర్చకు విజయసాయి సిద్ధమా? రుషికొండను ఎలా బోడిగుండు చేశారో చర్చిద్దామా? రేడియంట్ డెవలపర్స్‌తో విజయసాయిరెడ్డికి ఉన్న లాలూచీ ఏంటో చర్చిద్దమా?

వైసీపీ మూడేళ్ల పాలనలో కబ్జాలు తప్ప ఉత్తరాంధ్రలోచేసిన అభివృద్ధిఏంటి? చంద్రబాబు తెచ్చిన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ, ఐబీఎం,స్టార్టప్ కంపెనీ విలేజ్ 150కంపెనీలు,అదానీ వంటి కంపెనీలను వెళ్లగొట్టారు. పరిశ్రమలకు రాయితీలివ్వటం లేదు. కొవిడ్ టైం ప్రాపర్టీటాక్స్ వేశారు.అసలు మీరుఉత్తరాంధ్రకు చేసినమేలేంటి? వివేక హత్యకేసులో మొదట సీబీఐ విచారణ వద్దని, ఇప్పుడు సీబీఐ విచారణ అంటున్నారు.

## టీడీపీ హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందింది. విశాఖపట్నంలో ఐఐఎం, పెట్రోలియం యూనివర్శిటీ,ఐటీ కేంద్రం, మెడ్ టెక్ జోన్, లులూ, అదానీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఫిన్‌టెక్ వ్యాలీ, మిలీనియం ఐటీ టవర్స్, క్లౌడ్ సిటీ ఏర్పాటు, మూడు సార్లు సీఐఐ సదస్సులు నిర్వహించారు. శ్రీకాకుళంలో ఐఐటీ, భావనపాడు ఓడరేవు, డయాలసిస్ కేంద్రం, వంశధార, బాహుదా అనుసంధానం వంటివి జరిగాయి. విజయనగరంలో ట్రైబల్ యూనివర్శిటీ, మ్యూజిక్ అండ్ లలిత కళల హార్టీకల్చర్ కాలేజీ, సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం, తోటపల్లి రిజర్వాయర్, పతంజలి ఫుడ్‌పార్క్ ఇవన్నీ చంద్రబాబునాయుడి ఘనతే. కాదని వైసీపీ నేతలు చెప్పగలరా? ఉత్తరాంధ్రలో వైసీపీ బీసీ నేతల్ని కేవలం ప్రెస్ మీట్లకే పరిమితం చేశారు? కుల,మతాలకు అతీతంగా పనిచేస్తామని ప్రమాణం చేసిన వైసీపీ నేతలు కమ్మ కులంపై విషం చిమ్ముతున్నారు. అన్ని కులాల్ని అనగద్రొక్కుతున్నారు. ఉత్తరాంధ్రలో తన దందాలపై విజయసాయిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని పంచుమర్తి అనురాధ డిమాండ్ చేశారు.

# దారపనేని నరేంద్రను బలవంతంగా తీసుకువెళ్లిన సీబీఐ పోలీసులు

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసిన నరేంద్ర భార్య సౌభాగ్యం

అమరావతి, అక్టోబరు 13(చైతన్యరథం): ఈ నెల 12 వ తేదీ రాత్రి ఏడుగురు గుర్తుతెలియని వ్యక్తులు తన భర్తను బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలుగుదేశం పార్టీ మీడియా ప్రతినిధి దారపనేని నరేంద్ర భార్య సౌభాగ్యం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి గురువారం లేఖ రాశారు. బలవంతంగా ఎందుకు తీసుకెళున్నారని అడిగితే, తాము సీఐడీ పోలీసులమని చెప్పినట్లు తెలిపారు. చేతిరాతతో రాసిన ఒక లేఖపై తన చేత సంతకం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న కొంతమంది పోలీసు అధికారులు తన భర్తను కిడ్నాప్ చేశారన్నారు. తాను, తన పిల్లలు తీవ్ర భయాందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఎవరు ఏమిటో చెప్పకుండా తమ ఇంటిలోకి చొరబడి తన భర్తను ఏ విధంగా అరెస్ట్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. తన భర్త చేసిన తప్పేంటని అడిగారు. సెక్షన్ 41ఏ ప్రకారం తన భర్తకు నోటీసు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు.

### అర్థ రాత్రులు ఇంట్లోకి చొరబడే హక్కు పోలీసులకు ఉందా?

ఆర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో సుప్రీం కోర్టు ఆదేశాలను సీఐడీ పోలీసులు పాటించలేదని పేర్కొన్నారు. తన భర్త ఆరోగ్యానికి, ఆయన ప్రాణాలకు గ్యారెంటీ ఎవరిస్తారని అడిగారు. అర్థ రాత్రులు ఎవరి ఇంటిలోకైన చొరవబడే హక్కు పోలీసులకు ఉందా అని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను పోలీసులు ఉల్లంఘించారని ఆమె ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. తన భర్తకు ఏదైనా జరిగితే దానికి సీఐడీ పోలీసులదే బాధ్యతన్నారు. సీఐడీ పోలీసుల దుశ్చర్యలపై కలుగజేసుకోవాలని ఆమె కోరారు. తన భర్తను అక్రమంగా కిడ్నాప్ చేసిన సీఐడీ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సౌభాగ్యం విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నేతల కబంధహస్తాల్లో చిక్కిన విశాఖ నగరం

- భూదందాలపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి, అక్టోబరు 13(చైతన్యరథం): విశాఖ నగరాన్ని విజయసాయిరెడ్డి, వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఇతర నేతలు క్రైమ్, ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డాగా మార్చారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. రాబందుల్లా ఆ ప్రాంతంపై పడి విలువైన భూముల్ని వారు కబ్జాచేస్తూ, భూయజమానుల్ని రాబందుల్లా పీక్కుతింటున్నా సీఎం జగన్‌రెడ్డి వారిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు.

మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...తనపార్టీ ముఖ్యనేతలు, వైసీపీ చెంచాలు ముఖ్యమంత్రి అండదండలతోనే విశాఖ కేంద్రంగా భూదందాలకు తెరలేపారని ప్రజలంతా భావిస్తున్నారు. విజయసాయిరెడ్డి దసపల్లా భూములు సహా, ఇతర విలువైన భూముల్ని కొట్టేశారు. కూర్మన్న పాలెంలోని స్థలాన్ని వైసీపీ ఎంపీ ఎంవీవీ,రూ. 500 కోట్ల విలువైన మధురవాడ ఎస్సీసీ భూముల్ని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తమ్ముడు కాజేశాడు. వాటితోపాటు వైసీపీ నేతలు కొట్టేసిన భూముల జాబితా కొండవీటి చాంతాడంత ఉంది. డేటా సెంటర్ కు గత ప్రభుత్వం కేటాయించిన రూ. 600 కోట్ల భూమిని, హయగ్రీవా వృద్ధాశ్రమానికి చెందిన రూ. 400 కోట్ల భూమిని దిగమింగారు. బేపార్క్, రాడి సన్ హోటల్, భీమిలి బీచ్ రోడ్‌లోని నేరెళ్లవలసలోని రూ. 100కోట్ల భూమి కబ్జాకు గురైంది. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, బడులు,గుడులు సహా వేటినీ వైసీపీ భూమాఫియా వదలడం లేదు. ఈ విధంగా లెక్కకు మిక్కిలిగా సాగుతున్న భూకబ్జాలపై జగన్‌రెడ్డి ఎందుకు నోరువిప్పడం లేదు? విశాఖ నగరాన్ని, ఉత్తరాంధ్రను పూర్తిగా దోచేసి,కనుమరుగు చేసేవరకు ముఖ్యమంత్రి చూస్తూ ఊరుకుంటాడా? వైసీపీ భూమాఫియాతో విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంతం వణికిపోతోంది. రోజురోజుకీ పేట్రేగిపోతున్న విశాఖ భూమాఫియా దందాలు జగన్‌రెడ్డికి కనిపించడం లేదా? భూదందాలపై మీడియా కోడైకూస్తున్నా...ప్రధాన ప్రతిపక్షం గొంతు చించుకుంటున్నా జగన్‌రెడ్డి ఎందుకు చలించడంలేదు?

హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి జగన్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, విశాఖ నగరాన్ని కాపాడి, అక్కడి ప్రజలకు అండగా నిలవాలి. తక్షణమే తన పార్టీ నేతల భూదందాలపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. విశాఖ కేంద్రంగా సాగుతున్న భూదోపిడీపై మీడియా కోడైకూస్తున్నా, ప్రధాన ప్రతిపక్షమైన తాము అధారాలతోసహా బయటపెడుతున్నా జగన్‌రెడ్డి ఎందుకు చలించడంలేదు? తాను ఏ తప్పు చేయలేదని, ఎలాంటి విచారణ జరిపినా సిద్ధంగా ఉన్నానని విజయసాయిరెడ్డి సొల్లు కబుర్లు చెప్పాడు. చంద్రబాబు హయాంలో ఆర్థిక రాజధానిగా విశాఖ నగరం విరాజిల్లితే, వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడున్నరేళ్లలోనే రూ. 40వేల కోట్ల పైచిలుకు భూములు కొట్టేశారు. ఇంత జరుగుతున్నా విశాఖ నగరంలోని మేధావులు, ప్రజా సంఘాలు ఎందుకు స్పందించడంలేదు? లోపాయికారీగా రూ. 40వేల కోట్ల విలువైన భూములు కొట్టేసిన సంఘటనలను విశాఖనగర చరిత్రలో ఎన్నడైనా జరిగాయా అన్న ఆలోచన ఆ ప్రాం టత ప్రజలు, మేధావులు ఆలోచించాలి. వైసీపీ నేతలు, విజయసాయిరెడ్డి లాంటి పెద్ద తలకాయలు విశాఖ నగరంపై పడి, కనపడిన భూమినల్లా స్వాహా చేస్తున్నా కూడా ప్రభుత్వాధినేతలో స్పందన లేకపోవడం బాధాకరం. ముఖ్యమంత్రి తన అనుకూల మీడియా ముందు కట్టుకథలు చెప్పి, ప్రజల్ని నమ్మించడం కాకుండా, తక్షణమే విశాఖ కేంద్రంగా సాగుతున్న భూదందాలపై హైకోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించాలని బొండా ఉమా డిమాండ్‌చేశారు.

# 3రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని తగులబెట్టొద్దు!

- అమరావతికి సంఘీభావంగా 16న రౌండ్ టేబుల్ సమావేశం
- టిడిపి ఎన్‌ఆర్‌ఐ కోఆర్డినేటర్ కోమటి జయరాం

వాషింగ్టన్: మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని తగలబెట్టొద్దని తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగం కోఆర్డినేటర్ జయరాం కోమటి హితవు పలికారు. ఈనెల 16 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు వాషింగ్టన్ డిసి, వర్జీనియా నగరంలో అమరావతీ రాజధాని అంశంపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తానా పూర్వ అధ్యక్షులు సతీష్ వేమన తదితరులు పాల్గొంటారు. సాక్షాత్తు ముఖ్యమంత్రే ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తూ రాష్ట్ర సమైక్యత, సమగ్రతకు భంగం కలిగించడం దురదృష్టకరమన్నారు. వికేంద్రీకరణ ముసుగులో ఉత్తరాంధ్రను దోపిడీ చేస్తున్నారు. రాష్ట్ర నడిబొడ్డున నిర్మిస్తున్న రాజధానిపై మీకొచ్చిన బాధ ఏమిటని ప్రశ్నించారు.

అమరావతి రాజధాని సమస్య ఒక ప్రాంతానికే పరిమితమైన అంశంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అమెరికాలో సైతం అమరావతి రాజధానికి మద్దతు తెలియజేస్తున్నాం. అమరావతి రైతుల పాద యాత్రకు న్యాయస్థానం అనుమతిచ్చినప్పటికీ అడ్డంకులు సృష్టించడం మంచిది కాదన్నారు. అమరావతి రాజధాని అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో వాషింగ్టన్ డిసి ప్రాంతంలోని మేధావులు, విజ్ఞప్తులు, ప్రవాసాంధ్రు లంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయరాం కోరారు.



# భూకబ్జాలను కప్పిపుచ్చడానికే విశాఖ రాజధాని జపం

- గర్జనల పేరుతో ఉత్తరాంధ్రవాసులను రెచ్చగొడుతున్నారు
- తల్లిని ఓడించారని విశాఖవాసులపై జగన్‌రెడ్డికి పగ
- ప్రశాంత నగరం కబ్జాల మయం
- తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



అమరావతి, అక్టోబరు 13 (చైతన్యరథం): విశాఖ నగరంలో వైసీపీ నేతలు చేసే భూకబ్జాలను కప్పిపుచ్చడానికే విశాఖరాజధాని అని జపం చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు,తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారంజరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... నెల్లూరురెడ్డి వచ్చి ఉత్తరాంధ్రపై పెత్తనం చేస్తుంటే ఆప్రాంత అధికారపార్టీ నేతలు సిగ్గులే కుండా చప్పట్లుకొడుతున్నారు. తన తల్లిని ఓడించారన్న కక్షతో జగన్‌రెడ్డి విశాఖ వాసులపై పగబట్టినట్లు న్నాడు. ప్రశాంతమైన నగరాన్నినేరాలు, భూకబ్జాలు, అరాచకాల నెలవు చేశాడు. జగన్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పేరుతో వైసీపీ సూత్రధారులు, పాత్రధారులు నిర్వహిస్తున్నది ప్రజాగర్జన కాదు,భూకబ్జాదారుల గర్జన.

## భూ కబ్జాల బాగోతం బయటపడకుండా వికేంద్రీకరణ నినాదం

తన పార్టీ నేతల భూకబ్జాల బాగోతం బయటి ప్రపంచానికి తెలియకుండా చేయడానికే విశాఖను రాజధాని చేయాలన్న ఆలోచన జగన్ రెడ్డికి వచ్చింది. మూడున్నరేళ్ల నుంచి విచ్చలవిడిగా సాగిన వైసీపీ నేతల భూదందా తనను కబళించకూడదనే జగన్ రెడ్డి కొత్తగా వికేంద్రీకరణ నినాదం తెరపైకి తెచ్చాడు. ఉత్తరాంధ్రవాసుల్ని అమరావతి రైతులపైకి ఉసిగొల్పుతున్నాడు. వైసీపీ నిర్వహిస్తున్నది ప్రజాగర్జనా? భూకబ్జాదారుల గర్జనా? రాష్ట్ర ప్రజలు, ప్రతిపక్ష పార్టీలన్నీ అమరావతికి జై కొడుతుంటే, జగన్‌రెడ్డి ఆయన ప్రభుత్వం మాత్రం మూడుముక్కలాట ఆడుతున్నారు. ఇప్పుడు ఉత్తుత్తి గర్జనలు చేస్తున్న విజయసాయిరెడ్డికి, ఆ పార్టీ నేతలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తున్నప్పుడు గర్జన చేయాలనిపించలేదా? రైల్వేజోన్ సాధిస్తామంటూ రైలు బొమ్మని కారు వెనకాల తగిలించుకున్న మాజీ మంత్రి జోన్ సాధన కోసం ఏనాడూ ఎందుకు గర్జనలు పెట్టలేదు?

## విద్వేషాలు రెచ్చగొడుతూ గర్జనలకు పిలుపు

భూదోపిడీని యథేచ్ఛగా సాగించడానికే విశాఖ రాజధాని అంటూ, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ గర్జనలకు పిలుపునిచ్చారు. వికేంద్రీకరణ బిల్లుని అసెంబ్లీ నుంచి వెనక్కు తీసుకున్నవారు, ఇప్పుడు కొత్తగా అపాట పాడటం, చట్టంలోలేని వికేంద్రీకరణ కోసం గర్జనలు పెట్టడం విచిత్రంగా ఉంది. మూడేళ్ల నుంచి విశాఖపైలేని దురద వైసీపీ నేతలకు ఇప్పుడే ఎందుకు పుట్టుకొచ్చింది? వైసీపీ నేతలకు అసలు ప్రేమంతా విశాఖ నగరంలోని భూములు, అక్కడున్న ఆస్తులపైనే. వాటి కోసమే దొంగ నాటకాలతో, ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారు.రైతుల పాదయాత్ర విజయవంతమైతే తాడేపల్లి కొంపలో వారికి బ్యాటింగ్ చేస్తారన్నభయంతో వికేంద్రీకరణ పేరుతో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు వీధి నాటకాలు మొదలెట్టారు.

విశాఖలోని లులూ గ్రూప్, మెడ్‌టెక్ జోన్, అదానీ డేటాసెంటర్‌ను, వేలాది ఉద్యోగాలు ఇచ్చే ఐటీ సంస్థలను తరిమేసినవారు ఆ నగరాన్ని అభివృద్ధి చేస్తారా? జీవీఎంసీ పరిధిలోని రోడ్లను బాగుచేయలేని వారు రాజధాని కడతారా? విశాఖలో వారుసాగిస్తున్న భూదోపిడీ ప్రజలకు తెలియకూడదనే అమరావతి రైతుల పాదయాత్రపై పనిగట్టుకుని మరీ బురద జల్లుతున్నారు.

## భూదందాలో అపూర్వసహోదరులు విజయసాయి, ఎంవీవీ

పండుకోతి విజయసాయిరెడ్డి, విశాఖలోని భూయజమానుల మెడపై కత్తిపెట్టి మరీ దందాలు సాగిస్తున్నాడు. విజయసాయి దోచేసిన దసపల్లా భూములు, బేపార్క్, రాడిసన్ హోటల్, వాల్తేర్ భూదోపిడీపై తాము మాట్లాడుతుంటే, ఆయనే సొంత పార్టీ ఎంపీ ఎంవీవీ భూదందా బాగోతం బయట పెట్టాడు. విజయసాయి, ఎంవీవీ భూదందాలో అపూర్వ సహోదరుల్లా వ్యవహరిస్తున్నారని ఏ2 చెప్పాకే తెలిసింది. కూర్మన్నపాలెంలోని 15 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని డెవలప్ మెంట్ పేరుతో వైసీపీ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ.సత్యనారాయణ కాజేశాడు. దేశంలో ఎక్కడా లేని విధంగా భూయజమానికి 1 శాతం(14.400 చ. అడుగుల భూమి) ఎంపీకి 99శాతం వాటా ఇచ్చేలా ఒప్పందంచేసుకున్నారు. 10వ తరగతి మాత్రమే చదివిన ఎంపీ, తనస్నేహితుడు, న్యాయవాది అయిన కొప్పిశెట్టి శ్రీనివాస్‌తో సదరు భూమిపై కోర్టులో పిటిషన్ వేయించి, తర్వాత అతనికి కేవలం రెండు శాతం (30 వేల చ.అడుగులు) వాటా ఇచ్చిసరిపెట్టి అతనితో ఒప్పందంచేసుకున్నాడు. గజం భూమి రూ.లక్ష విలువ చేసే 15లక్షల చ.అడుగుల స్థలాన్ని తన ఖాపెట్టి, ఎల్‌ఐసీ సంస్థ నుంచి రూ.125కోట్లు రుణం తీసుకున్నాడు. 15లక్షల చ.అడుగుల భూమిని 19,61,500 చ.అడుగులుగా చూపించి ఎంపీ ఎంవీవీ బ్యాంకుల్లో రుణం కూడా తీసుకున్నారు. సదరు భూమికి అసలు యజమానులైన వారికి తెలియకుండా వారి పేర్లతో ఎంపీనే స్వయంగా జీపీఏ తీసుకున్నాడు. (1:99 బిజినెస్ డీల్ ఒప్పంద పత్రం, జీపీఏ పత్రం, ఇతర డాక్యుమెంట్లను అనిత విలేకరులకు చూపించారు) విశాఖలో వీధిలైట్లు వేయలేని వైసీపీ నేతలు, అంగుళం భూమి వదలకుండా ఆ నగరాన్ని కబ్జాల కేంద్రంగా మార్చారు. ఉత్తరాంధ్రని అభివృద్ధి చేస్తామంటూ, విశాఖ భూదోపిడీని తెరమరుగుచేయాలని చూస్తున్నారు. విశాఖలోని ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టిన వారు,ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా? విశాఖ పట్నం కలెక్టరేట్, పాలిటెక్నిక్, ప్రభుత్వ కళాశాలలు, డైరీఫామ్, పోలీస్ క్వార్టర్స్, గవర్నమెంట్ సర్క్యూట్ హౌస్, పీడబ్ల్యూడీ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం ఇలా దాదాపు 200 ఎకరాలకు పైగా భూముల్ని తాకట్టుపెట్టడమేనా వైసీపీ నేతలు, ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి వికేంద్రీకరణ? న్యాయస్థానం అనుమతితో పాదయాత్ర చేస్తున్న రైతులపై ఒక కర్రలేపితే, వంద కర్రలు లేస్తాయని గుర్తుంచుకోండి. ఎన్ని పిచ్చికుక్కలు మొరిగినా అమరావతిరైతుల పాదయాత్ర విజయవంతమై తీరుతుంది. రాజధానిగా అమరావతే చరిత్రలో నిలిచిపోతుందని అనిత స్పష్టం చేశారు.

# ములాయం కుటుంబ సభ్యులకు యనమల పరామర్శ

అమరావతి, అక్టోబరు 13(చైతన్యరథం): సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల టీడీపీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విచారం వ్యక్తం చేశారు. ములాయం స్వగ్రామమైన ఉత్తరప్రదేశ్ లోని ఇటావా జిల్లా సాయిఫాయి వెళ్లిన యనమల ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ములాయం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్ తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ములాయం మరణంతో దేశం ఒక దార్శనికుడిని, గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందని యనమల అన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన సాధించిన విజయాలు అసాధారణమైనవని పేర్కొన్నారు. తన జీవిత కాలమంతా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే ములాయం పని చేశారని యనమల రామకృష్ణుడు గుర్తుచేసుకున్నారు.

# సొంతవాళ్లు కోట్లు దోచుకున్నా పట్టించుకోరా జగన్ రెడ్డీ?

## మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి సూటిప్రశ్న



విశాఖపట్నం (చైతన్యరథం), అక్టోబర్ 13: సొంత పార్టీ వాళ్లు కోట్లు దోచుకున్నాముఖ్యమంత్రి జగన్ పట్టించుకోరా అని మాజీమంత్రి బండారు సత్య నారాయణమూర్తి నిలదీశారు. విశాఖలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బండారు విలేకరులతో మాట్లాడుతూ... కూర్మన్నపాలెం భూ యజమానులకు కేవలం 0.9శాతం ఇచ్చి, ఎంపీకి చెందిన ఎంవీవీ వెంచర్ 99.1 శాతం షేర్ ను తీసుకున్న అంశాన్ని గతేడాది జులైలో జీవీఎంసీ కౌన్సిల్‌లో తమ సభ్యుడు లేవనెత్తారని తెలిపారు. ఆరోజు విజయసాయిరెడ్డి ఎందుకు ఆరా తీయలేదు? తెలిసి కూడా సమాచారాన్ని ప్రభుత్వానికి చెప్పకపోవడం విజయసాయిరెడ్డి చేసిన నేరం కాదా అని ప్రశ్నించారు. కూర్మన్నపాలెం-ఫకీర్ తకియా 30 అడుగుల రోడ్డును 100 అడుగుల రోడ్డు అని తప్పుగా చూపించారని ఆరోపించారు. 15 లక్షల చదురపు అడుగుల్లో నిర్మాణ అనుమతుల కోసం అడ్డగోలుగా నిబంధనలు తుంగలో తొక్కారన్నారు. రైవాడ కాల్వను కప్పి మరీ శ్లాబులు వేశారని తెలిపారు. ఎంపి ఎంవీవీ తన ప్రాజెక్టు కోసం శ్మశానాన్ని కూడా కబ్జా చేశారని తెలిపారు. ఎంపీలు వాటా ఇస్తే జగన్ ఊరుకుంటారా అని ప్రశ్నించారు. హయగ్రీవ ఫామ్స్‌లో అనుమతి ఇవ్వకుండా నిర్మాణం ఎలా చేపడతారని అన్నారు. ఒక్క ఫోన్ కాల్ అప్పటి కమిషనర్ సృజనపై ఒత్తిడి తెచ్చిన మాట నిజం కాదా? కమిషనర్ బదిలీకి ఎందుకు వత్తిడి తెచ్చారని ప్రశ్నించారు. స్కామ్ లు బయటకు రాకుండా పక్కదారి పట్టించడానికేనా 3 రాజధానుల నాటకమాడుతున్నారని దుయ్యబట్టారు. దసపల్లా, హయగ్రీవ, కూర్మానపాలెం భూకుంభ కోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి జగన్ రెడ్డి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాల డిమాండ్ చేశారు. విశాఖను దోపిడీల రాజధానిగా మార్చేస్తున్నారని బండారు దుయ్యబట్టారు.

**అభివృద్ధిపేరుతో విశాఖవాసులను వంచిస్తున్నారు: పల్లా**

టిడిపి విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ...కూర్మన్న పాలెంలో అడ్డగోలుగా 15లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణాలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో స్కాములు చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి పేరుతో విశాఖ వాసులను మోసగిస్తున్నారని అన్నారు. జూలై 12,2021న నిర్వాసితుల భూములను ఆక్రమించి ఎలా నిర్మాణాలు చేస్తారని తాము నిరసన తెలిపామన్నారు. వైసీపి నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా కూర్మన్నపాలెం కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎంపి ఎంవివి సత్యనారాయణపై సెక్షన్ 427తో మరో నాలుగు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదుచేసే అవకాశముందని తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు ఎం డి నజీర్, బోండా జగన్, విశాఖ పార్లమెంటరీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే వణుకే



రాయదుర్గం(చైతన్యరథం), అక్టోబర్ 13: చినుకు పడితే చాలు రాయదుర్గం ప్రజలు చివురుటాకుల్లా వణికి పోతున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణ టీడీపీ నాయకులతో కలిసి రాయదుర్గంలో ముంపునకు గురైన 8వ వార్డులోని పలుప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారీవర్షం వల్ల నష్టపోయిన బాధితులతో మాట్లాడారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు తాము నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి దాపురించిందని పలువురు వర్ష బాధితులు బాధను వ్యక్తపరిచారు. పట్టణంలో మురుగు నీటి కాలువల సామర్థ్యం తక్కువ వుండటం, పూడిక తీయకపోవడం వల్లే నీళ్లన్నీ ఇళ్లలోకి చేరాయన్నారు. ఇళ్లలోకి నీరన్ని చేరి చేనేత మగ్గాల గుంతలు జలమయమయ్యాయన్నారు. నాగరత్నమ్మ అనే మహిళ తన మగ్గం గుంతలోకి, ఇంటిలోకి నీరు చేరితే ఇంతవరకు ఆదుకోవడానికి ఎవరు రాలేదని కాలవతో ఆవేదన వ్యక్తంచేసింది. రాత్రిళ్లు కురుస్తున్న వర్షాలకు తమకు నిద్ర కరువైందని, ప్రతి రాత్రిబిక్కు బిక్కుమంటూ గడుపుతున్నామని కాలవ వద్ద పలువురు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రుళ్లు ఇళ్లలోకి చేరిన నీటిని ఎత్తిపోసుకోవడానికే చాలా ఇబ్బందిగా ఉందని కొందరు మహిళలు బాధపడ్డారు. వర్షాల వల్ల ప్రతిరోజు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మమ్మల్ని పలకరించిన పాపాన పోలేదని వారు అగ్రహం వ్యక్తంచేశారు. నిత్యావసర వస్తువులు తడిసి ముద్దయ్యాయన్నారు.గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు కుట్టడానికి తెచ్చుకున్న బట్టలు అన్ని తడిసిపోయాయన్నారు. ఇళ్లలోకి నీరు చేరి ఆర్థిక నష్టం జరిగినా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు భరోసా కల్పించడంపోవడం బాధాకరమన్నారు. ముంపుప్రాంత ప్రజలకు తాత్కాలిక ఉపశమనంగా ఆర్థిక సహాయం అందించుటకు ఒక్క అధికారి కూడా ముందుకు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం, ప్రజల కష్టాలను తీర్చాల్సిన అధికారులు కనిపించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ముంపునకు గురైన ప్రాంతాలను, నష్టపోయిన ప్రజల్ని ఆదుకోవడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, 8వ వార్డు ఇంఛార్జీ ముదిగల్లు జ్యోతి, వార్డు కమిటీ సభ్యులు రాము, మంజు, సరళ లోకేష్, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం,జిల్లా వాణిజ్యసెల్ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డీపూడి మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా, కరెన్న, మాజీ కౌన్సిలర్ వై.వెంకటేశులు, కెపి దొడ్డి నాగరాజు,బిసి సెల్ పోరాళ్ల సురేంద్ర, నాయకుల తిప్పేస్వామి, ఎస్సి సెల్ మల్లి, మైనార్టీ సెల్ గఫుర్, కెడిమి తిప్పేస్వామి, అగ్రహారం కిరణ్, ఆటో మల్లెషి, అశోక్, దాసరి సత్తి, బట్టి తిప్పేస్వామి, ప్రవీణ్, సోషల్ మీడియా సభ్యులు కరుణాకర్, మారుతీ, కావలి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఉత్తరాంధ్రపై విజయ సాయిరెడ్డి పెత్తనం ఏంటి?

- ఉత్తరాంధ్రపై ప్రేమా... భూములపై మమకారమా?
- వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పే దమ్ముందా?
- టిడిపి నేతలు గురుమూర్తి, పీరయ్య ధ్వజం



విజయవాడ(చైతన్యరథం) అక్టోబర్ 13: మూడు రాజధానులని చెప్పి ప్రజలను ప్రాంతాలవారీగా విడదీయాలని చూస్తున్న జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలకు ఉత్తరాంధ్ర మీద ప్రేమ కంటే అక్కడి భూములపై మమకారమే ఎక్కువగా ఉందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నరేగా ఫిర్యాదుల విభాగం సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి, పోతుగంటి పీరయ్య ఆరోపించారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ...అసెంబ్లీ సాక్షిగా అమరావతే రాజధాని అని ఒప్పుకున్న జగన్‌రెడ్డి అభివృద్ధి చేతకాక ప్రజలను రెచ్చగొట్టి, ప్రాంతాలవారీగా విడగొట్టి రాబోయే ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. విజయసాయిరెడ్డి, వైసీపీ నాయకుల బృందం కోట్లాది రూపాయల విలువచేసే విశాఖ భూములను అడ్డగోలుగా ఆక్రమించుకున్నారని, విశాఖలో ప్రజలు తమ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. విశాఖను పరిపాలన రాజధాని అని చెప్పి ఆక్రమించుకున్న భూములను రియల్ మాఫియా ద్వారా ఎక్కువ ధరలకు విక్రయించి కోట్లు దండుకోవాలన్నది వారి పన్నాగమని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో అత్యధికంగా ఉన్న బీసీలపై విజయ విజయసాయిరెడ్డి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రకు చెందిన దివంగత కింజరపు ఎర్రం నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపి రామ్మోహన్ నాయుడు,మాజీమంత్రులు చింతకాయల అయన్న పాత్రుడు, కిమిడి కళా వెంకట్రావు, బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ్‌సుందర్ శివాజీ వంటి ఎంతోమంది బీసీలకు ఉన్నత పదవులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. అభివృద్ధి చేతకాని అసమర్థులు ప్రాంతాలు, కులాలు మతాల గురించి మాట్లాడతారని, ఉత్తరాంధ్రకు వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటోచెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకువస్తున్న విశేషస్పందన చూసి ఓర్వలేని జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర మంత్రులతో ఆ ప్రాంత ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, వైసిపి కార్యకర్తలతో పాదయాత్రపై మంత్రుల బృందం దాడులకు తెగబడుతున్నారని అన్నారు. విశాఖలో భూదందాల కోసం జగన్‌రెడ్డి ఆడే రాజకీయ మాయలో పడొద్దని ఉత్తరాంధ్ర ప్రజలకు గురుమూర్తి, పీరయ్య విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీగా శ్రీకాంత్‌ను గెలిపించి వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పండి

## పట్టభద్రులకు నెల్లూరు టిడిపి అధ్యక్షుడు సుబ్బారావు పిలుపు



నెల్లూరు (చైతన్యరథం), అక్టోబర్ 13: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగ యువత వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని నెల్లూరు నగర టిడిపి అధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పిలుపునిచ్చారు. ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తరపున గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ములుమూడి బస్టాండ్ సర్కిల్ నుంచి 46, 47 డివిజన్ల పరిధిలోని చిన్నబజార్, మార్కెట్ ఏరియా, కాకర్ల వారి వీధి, వివిద షాపింగ్ కాంప్లెక్సులలో పనిచేసే ఉద్యోగులకు ఓటర్ల నమోదు నెం.18 ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి కొల్లూరు బాలకృష్ణ చౌదరి, విజినపల్లి సుగుణ, పూర్ణ కళాధర్, ధర్మవరం గణేష్ కుమార్, ప్రకాష్ ఆచారి, వంశీ, సిద్ధకళాచారి,పెళ్లూరు రమేష్, మన్నారుస్వామి, గజ్జెల నాగర్జున, ఖజానా బ్రహ్మయ్య, ఎస్ సుధ, సి.లోకి, సీమకుర్తి వెంకటేశ్వర్లు, వి.సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావుగారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 అక్టోబర్ లోపు ఎవరైనా గ్రాడ్యుయేషన్ పాస్ అయిన వాళ్ళు ఈ పట్టభద్రుల ఎన్నికల కోసం ముందుగా వారి ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న విద్యా వంతుడైన కంచెర్ల శ్రీకాంత్‌ని బలపరిచి అండగా నిలవాలని కోరారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేషన్ ఓటర్ లిస్ట్ మొత్తం రద్దుచేశారని, కొత్తగా ఓటును అక్టోబర్ 1 నుండి నవంబర్ 7వ తేదీ వరకు పట్టభద్రులు ఓటును నమోదుచేసుకోవాలని అన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శ్రీకాంత్‌ను గెలిపించి యువత, విద్యావంతులు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

# రుషికొండ అంశంలో ప్రభుత్వం ఏదో దాస్తున్నట్లు కన్పిస్తోంది

- కేంద్రం వేసిన కమిటీని ఎందుకు అడ్డుకుంటున్నారు?
- జగన్ సర్కారు వైఖరిపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 13: విశాఖ పట్నంలోని రుషికొండ తవ్వకాలపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు గురువారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. అభివృద్ధి పేరిట కొండలను తొలిచేస్తున్న అంశంపై ప్రభుత్వం ఏదో దాస్తోందని నర్మగర్భ వ్యాఖ్యలు చేసింది. రుషికొండ తవ్వకాలపై దాఖలైన పిటీషన్‌లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అభివృద్ధి పేరిట కొండలను తవ్వేస్తూ... మరోవైపు అభివృద్ధి కోసం పాదయాత్ర చేస్తుంటే ఆ ప్రాంతానికి రానివ్వమంటున్నారు.

ప్రభుత్వంలో విభిన్న వైఖరిలు ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. రుషికొండ అంశంపై ప్రభుత్వం వైపు నుంచి ఏదో దాస్తున్నట్లు కనిపిస్తోందని బెంచ్ అభిప్రాయపడింది. కేంద్ర అటవీశాఖ ఆధ్వర్యం లో రుషికొండ తనిఖీ చేయాలని పంపుతామని.. కమిటీ వేస్తే మీరెందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా రని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపున న్యాయవాదులు.. 9.88 ఎకరాలకు అనుమతిస్తే 20 ఎకరాల్లో తవ్వకాలు చేశారని చెప్పారు. గూగుల్ మ్యాప్‌లను అందించారు. అయితే ఈ వాదనలను ప్రభుత్వ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి ఖండించారు.

ప్రభుత్వం 9.88 ఎకరాలకే పరిమితమయిందని చెప్పారు. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా.. గూగుల్ మ్యాప్ లు అబద్దాలు చెబుతాయా? అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఇందుకు సంబం ధించి అఫిడవిట్ దాఖలు చేస్తామని.. అప్పటివరకు సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది న్యాయ స్థానాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏదో దాస్తున్నట్టుగా ఉందని సందేహం వ్యక్తం చేసిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం.. ప్రభుత్వం అఫిడ విట్ దాఖలు చేసిన తర్వాత నిజానిజాలు తేలుతాయని వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.

# ఎవర్ని కదిలించినా.. కన్నీరు వర్షిస్తోంది!

- ప్రొటెక్షన్ వాల్ కట్టకపోవడం వల్లే ఈస్థాయి వరదలు
- నిర్వాసితులకు పూర్తి స్థాయిలో సాయం అందించాలి
- బాధితుల కష్టాలపై సీఎంకు లేఖ అందిస్తాం
- పరిటాల రవీంద్ర ట్రస్ట్ తరుపున బాధితులకు నిత్యావసర వస్తువులు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రి పరిటాల సునీత పర్యటన

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)

వరద ప్రభావిత ప్రాంతంలో ఎవర్ని కదిలించినా.. కన్నీరే ఉబికి వస్తోందని మాజీ మంత్రి పరిటాల సునీత ఆవేదన వ్యక్తంచేశారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలో రెండో రోజు స్థానిక టీడీపీ నేతలతో కలసి ఆమె పర్యటించారు. గురువారం నాడు పరిటాల సునీత వరద ప్రభావితం ఉన్న సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల, దండోరా కాలనీ, బిఎన్ఆర్ కాలనీ, ఆదర్శ



నగర్, గొడుగు ముత్యాలప్ప కాలనీల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూశారు. రెండు రోజులుగా వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం రాచానపల్లి నుంచి కొడిమి, నరసనాయనకుంట గ్రామాలకు వెళ్లే దారిలో వాగు పరిస్థితి పరిశీలించారు. బిఎన్ఆర్ కాలనీ నుంచి సదాశివ కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టును, రాచానపల్లి నుంచి దర్గా కొట్టాలకు వెళ్లే దారిలో మరియు రాచానపల్లి నుంచి జ్యోతిబసు కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టుల పరిస్థితిని అనంతరం నడిమి వంక, రుద్రంపేట బ్రిడ్జి సమీపంలోని వాగు అక్రమణలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలు చాలా దయనీయంగా ఉన్నాయన్నారు. వారు రెండు రోజులుగా ప్రాణ భయంతో గడుపుతున్నారని అన్నారు. వారికి ఆహారం అందించినా.. తినలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో వారికి ధైర్యం చెప్పే వారు ఉండాలన్నారు. మా తరుపున ఇప్పటికే టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టడంతో పాటు భోజనం కూడా మూడు పూటలా అందిస్తున్నారన్నారు. అలాగే వారం రోజులకు సరిపడా నిత్యావసర వస్తువల్ని మా సొంత ఖర్చులతో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ ప్రొటెక్షన్ వాల్ కట్టి ఉంటే ఇంత దారుణమైన పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వంలోనే వాల్ మంజూరైందని.. అప్పట్లో పార్టీ అధికారం కోల్పోవడం వల్ల సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పెద్ద పెద్ద నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసిన ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రొటెక్షన్ వాల్ నిర్మించి వరద బాధితులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని సీఎం జగన్ కు





# 16న దుబాయ్‌లో ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ వార్షికోత్సవం

ముఖ్య అథితులుగా రావి రాధాకృష్ణ, సూర్యారావు

దుబాయ్: దుబాయ్‌లో తెలుగు వారు నిర్వహిస్తున్న ఆంధ్ర ట్రినిటీ క్రైస్తవ 15వ వార్షికోత్సవాన్ని ఈనెల 16న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గల్ఫ్ టిడిపి అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. దుబాయ్ లోని సూడాని క్లబ్ లో ఈ ఉత్సవాలను ఘనంగా జరపడానికి నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇందుకు యూఏఈ తెలుగుదేశం పార్టీ నాయకులు తమవంతు సహకారం అందిస్తున్నారు. క్రైస్తవ వార్షికోత్సవం అనంతరం యూఏఈ తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో గొల్లపల్లి సూర్యారావు, రావి రాధా కృష్ణా తో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు యూఏఈ టిడిపి నాయకులు తెలిపారు . గల్ఫ్ లో టిడిపి కమిటీలు వేసిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యూఏఈ టిడిపి నాయకులు షేక్ ఖదర్ బాషా, విశ్వేశ్వరరావు, వాసు పుడిపిరెడ్డి , నిరంజన్ , రవికిరణ్, సింగయ్య , హరి కల్లూరి , దుర్గాప్రసాద్ , పార్థసారథి, దిలీప్ , షబ్బీర్ అలీ, వినోద్ , అనిల్ తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఎపిలో ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోంది!

## కేంద్ర హోంమంత్రి నిత్యానందరాయ్‌కి టిడిపి ఎంపిల ఫిర్యాదు



న్యూఢిల్లీ: ఏపీలో చట్టబద్ధ పాలన సాగడం లేదని, పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని కేంద్ర హోంశాఖకు టీడీపీ ఎంపిలు ఫిర్యాదు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్తోగ గురువారం టీడీపీ ఎంపీల బృందం భేటీ అయింది. మంత్రులు, అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టీడీపీ ఎంపీలు కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్ర పోలీసులు ఉద్దేశపూర్వకంగా పౌరుల ప్రాథమిక హక్కులను అణిచివేస్తున్నారని కేంద్రమంత్రికి ఎంపీల బృందం తెలిపింది. చట్టబద్ధ పాలన సాగేలా కేంద్ర హోంశాఖ జోక్యం చేసుకొని ఆదేశాలు ఇవ్వాలని టీడీపీ ఎంపీలు విజ్ఞప్తిచేశారు.

**ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని: కేంద్రమంత్రి నిత్యానందరాయ్**

ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది... ఏ రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండవని కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రితో టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, గల్లా జయదేవ్ భేటీ సందర్భంగా ఏపీ రాజధాని అంశంపై నిద్యానందరాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో రెండు రాజధానులు ఉన్నాయి. కానీ అవి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. రైతుల పాదయాత్రకు ఆటంకాలు కలిగించడం సరికాదన్నారు. డీజీపీతో మాట్లాడిన స్పష్టమైన అదేశిస్తామని టీడీపీ ఎంపీలతో కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రపై దాడికి కుట్ర!

## కేంద్ర హోంశాఖకు ఎంపి కనకమేడల లేఖ

న్యూఢిల్లీ: అమరావతి నుంచి అరసవిల్లి వరకు పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులపై దాడి చేసేందుకు వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని,రైతులు రక్షణ కల్పించాలని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర హోం సెక్రటరీ అజయ్‌కుమార్ భల్లాకు ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ ఒక లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలాఉంది. రాజధానికి భూములిచ్చిన 29 వేల మంది రైతులు అన్యాయానికి గురయ్యారు. రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి, జస్టిస్ డివిఎస్ ఎస్ సోమాయాజులు ధర్మాసనం మార్చి 3,2022న చాలా స్పష్టంగా చెప్పింది. ఏపీసీఆర్.డి.ఏ చట్టం ప్రకారం, ల్యాండ్ పూలింగ్ యాక్ట్‌ప్రకారం అంగీకరించిన నిబంధనల ప్రకారం రాజధాని ప్రాంతాన్ని ఆరు నెలల్లో అభివృద్ధి చేసి రైతులకు ప్లాట్లు ఇవ్వాలని ఆదేశించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోవడమే కాకుండా సెప్టంబర్, 2022 నాటికి కూడా దీనిపై సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేయలేదు. రాజధానికి భూములిచ్చిన రైతులు జీవనాధారం కోల్పోయింది. ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన కౌలు సైతం ఇవ్వడం లేదు. భూములిచ్చిన 29 వేల మంది రైతులలో 21 వేల మంది రైతులు సన్న, చిన్నకారు రైతులే. అమరావతినే రాజధానిగా కొనసాగించాలంటూ రైతులు గత వెయ్యి రోజులుగా పోరాటం చేస్తున్నారు. అమరావతి టు అరసవెల్లి



పాదయాత్రకు పోలీసులు అనుమతినిరాకరించడంతో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 09.09.2022న పాత యాత్రకు అనుమతించింది. కానీ,అధికారపార్టీ నాయకుల ఆదేశాలతో కొంతమంది పోలీసులు గౌరవ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. అధికారపార్టీ నాయకులు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పాదయాత్రపై కుట్రలు చేస్తున్నారు.పాదయాత్రను ముందుండి నడిపిస్తున్న మహిళా రైతులపై అధికారపార్టీ మంత్రులు అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.

1. 12.09.2022న శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారం పాదయాత్రను అసమర్థుల అంతిమ యాత్ర, ఉన్మాదయాత్ర అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు.
2. 13.09.2022 న రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ శ్రీకాకుళం ప్రజలు నోరుమూసుకుని చూస్తూ ఊరుకోరు. శ్రీకాకుళం ప్రజలు కూలీలు అనుకుంటున్నారా అని వ్యాఖ్యానించారు.
3. 13.09.2022 న ధర్మాన ప్రసాదరావు సోదరుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ... పాదయాత్ర చేస్తున్న రైతులకు ఉత్తరాంధ్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.
4. పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాద్ దేవుడి పేరుతో దెయ్యాలు చేస్తున్న పాదయాత్ర అని మాట్లాడారు.
5. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ "పాదయాత్రను నిలుపుదల చేసేందుకు ఐదు నిముషాలు చాలు.ఆత్మగౌరవం సమస్య వస్తే మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని మాట్లాడారు.
6. అంబటి రాంబాబు మాట్లాడుతూ ఇది ఒళ్లు బలిసిన వాళ్లు చేస్తున్న పాదయాత్ర అని మాట్లాడారు.
7. పశుసంవర్ధక శాఖా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ అమరావతి రాజధాని కావాలని వస్తున్న వారిని కాలర్ పట్టుకుని నిలదీయండి అని రెచ్చగొట్టే ప్రయత్నంచేశారు.

పైన మాటలు చూస్తుంటే రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మంత్రులు మాట్లాడాల్సిన మాటలేనా? వై.ఎస్.ఆర్.సి.పి తప్పాఅన్నిరాజకీయ పార్టీలు అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగిందచాలని గిమాండ్ చేస్తున్నాయి. పాదయాత్ర చేస్తున్న రైతులపై అధికారపార్టీ గూండాలు దాడి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. రైతులకు రక్షణ కల్పించాల్సిందిగా హోం సెక్రటరీకి ఎంపి కనకమేడల విజ్ఞప్తిచేశారు.

# అమరావతి పాదయాత్రలో రేపు కీలక ఘట్టం

- గోదావరి వంతెనపైనుంచి తూర్పుగోదావరిలో ప్రవేశం
- ముందే మొదలైన కుట్రలు... వంతెన మూసివేస్తున్నట్లు ప్రకటన

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి, రాజమండ్రి)

అమరావతి రైతుల పాదయాత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. ఇప్పటివరకు పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్ర శనివారం గోదావరి బ్రిడ్జి మీదుగా తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించనుంది. శుక్రవారం ఉదయం 08:30 గంటలకు నిడదవోలు నియోజకవర్గం మునిపల్లె నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం నిడదవోలులో భోజన విరామం తీసుకొని కొవ్వూరు నియోజకవర్గం ఎస్ ముప్పవరం యాత్ర సాగనుంది. గురువారం నిడదవోలు నియోజకవర్గంలో అమరావతి రైతుల పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. అడుగడుగునా జనం హారతులుపట్టి పూలుచల్లుతూ జేజేలు పలికారు. 33వరోజైన శనివారం 15కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఘన స్వాగతం పలికారు. శనివారం గోదావరి బ్రిడ్జి మీదుగా యాత్ర తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించాల్సి ఉండగా, అప్పుడే ప్రభుత్వం కుట్రలు మొదలయ్యాయి. రిపేర్ల నిమిత్తం కొవ్వూరు వంతెనను శుక్రవారం నుంచి మూసివేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు ట్రాఫిక్ ను 4వ బ్రిడ్జి మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల అమరావతి రైతుల పాదయాత్ర మరో 5కిలోమీటర్లమేర అదనంగా సాగాల్సి ఉంటుంది.



**ఎన్ని ఆటంకాలు ఎదురైనా మా అడుగు ముందుకే!**

కొందరు మాపై విషం చిమ్ముతూ అడ్డంకులు సృష్టించినా, ఎండా, వానలు ఉన్నా మా మనోబలం చెక్కుచెదరలేదని జెఏసి కన్వీనర్ శివారెడ్డి పేర్కొన్నారు. కొడాలి నాని మా మీద చమత్కార బాణాలు వేస్తున్నాడు, జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఎందుకు తప్పుడు లెక్కలు చెప్పారని ప్రశ్నించారు. ఆయన పెట్టిన ముద్దులు గిన్నీస్ బుక్ కు ఎక్కాయని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయవద్దని మేం ఏనాడు కోరుకోలేదు. వారు విశాఖను ప్రపంచ నగరంగా మార్చడానికి ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. మా పాదయాత్రకు పోటీగా పెయిడ్ ఆర్టిస్టులతో నిరసన చేయిస్తున్నారు. మేం అరసవల్లి వెళ్లే లోపు సుప్రీంకోర్టులో ప్రభుత్వం వేసిన పిటీషన్ డిస్మిస్ అవుతుందని అన్నారు.

**రాష్ట్రానికి పట్టిన చెద వైసిపి ఎమ్మెల్యేలు**

జెఏసి కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ పంటలకు చెద పట్టినట్లుగా రాష్ట్రాన్ని 151మంది వైసిపి ఎమ్మెల్యేలు పట్టారని దుయ్యబట్టారు. వీరంతా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు, పోలీసులు వారికి సహకరిస్తున్నారని అన్నారు. మేము మీ మంత్రుల్లాగా ఒళ్ళు బలిసి పాదయాత్ర చేయడంలేదు మంత్రులు సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని అన్నారు. సమైక్యాంధ్ర సమయంలో మంత్రిగాచేసిన అక్రమాలపై సీబీఐ విచారణకు మంత్రి బొత్స సిద్ధమా అని సవాల్ విసిరారు. అవసరమైతే పాదయాత్ర ముగి సిన తరువాత కూడా మంత్రుల అక్రమాలను ప్రచారం చేస్తామని తిరుపతి రావు పేర్కొన్నారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం బాగుపడినట్లు చరిత్ర లేదు, ప్రజలు ఈ పగటి వేషగాళ్ల మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

---

### వైసిపిది అభివృద్ధి వికేంద్రీకరణ కాదు...

# అవినీతి వికేంద్రీకణ!

### శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు

(శ్రీకాకుళం (చైతన్యరథం), అక్టోబర్ 13: వైసీపీది అభివృద్ధి వికేంద్రీకరణ కాదు.. అవినీతి వికేంద్రీకరణ అని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు దుయ్యబట్టారు. టెక్కలిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... భూముల కబ్జా కోసమే విశాఖ నగరాన్ని ఎంచుకున్నారు. వారు చేసేది విశాఖ రాజధాని కాదు.. విజయసాయిరెడ్డి రాజధాని అని అన్నారు. శాంతియుత యాత్ర చేస్తున్న రైతుల్ని ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందన్నారు. రాజధానుల మార్పు యోచన నాడు తుగ్లక్ ది.. నేడు జగన్ దని ఎద్దేవా చేశారు.



ఉత్తరాంధ్ర ప్రజలకు కావాల్సింది అభివృద్ధి... సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ మూడుముక్కలాట ఆడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత ఎజెండాతో 3 రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

### నా ప్రాణాలకు ఏం జరిగినా

# సిఎం జగన్ దే బాధ్యత

### మరోమారు మీడియాతో దస్తగిరి



కడప (చైతన్యరథం), అక్టోబర్ 13: తన ప్రాణాలకు ఏం హాని జరిగితే సీఎం జగన్‌దే బాధ్యత అని వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి పేర్కొన్నారు. కడపలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులంతా సీఎం చెప్పినట్లే వింటారు. అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగన్ అందరూ ఒకే కుటుంబం, నన్ను ఏమైనా చేస్తారేమోనని భయంగా ఉందని అన్నారు. వివేకా కేసు ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డుపడుతున్నారు. కేసులో పెద్దలనే కీలుబొమ్మల్ని చేసి ఆడిస్తున్నారని అన్నారు. వారికి నేను లెక్క కాదు. నాకు ప్రాణభయంఉంది. రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. గన్‌మెన్లను ఎందుకు మార్చారని ఎస్పీకి ఫిర్యాదు చేశా, నా వ్యాఖ్యలు అసత్యాలని ఎస్పీ చెప్పడం బాధాకరమని తెలిపారు. సమస్య నాది.. ఏం కుట్ర జరుగుతుందో నాకు తెలుసని దస్తగిరి చెప్పారు.

# గుడ్డు... వెరీగుడ్డూ...!



◆ రోజుకో గుడ్డుతింటే ఆరోగ్యం భేష్

◆ రోగనిరోధకశక్తి, కంటిచూపుకు వజ్రాయుధం ◆ నేడు ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా

పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండే కోడిగుడ్డు వినియోగం గత మూడేళ్లుగా పెరుగుతూ వస్తోంది. గుడ్ల వల్ల కలిగే ప్రయోజనాలు, అందులో పోషక విలువలను చాటేందుకు ప్రపంచ గుడ్డు దినోత్సవం జరపాలని 1996లో ఇంటర్నేషన్ ఎగ్ కౌన్సిల్ నిర్ణయించింది. వియన్నాలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఏటా అక్టోబర్ రెండో శుక్రవారం నాడు ప్రపంచ గుడ్డు దినోత్సవం జరుపుకుంటున్నారు. గుడ్ల ఉత్పత్తిలో చైనా, అమెరికా తర్వాత ఇండియా ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది. ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం 2021-22లో భారత్‌లో గుడ్ల ఉత్పత్తి 122.11 బిలియన్లుగా ఉంది. 2014-15లో అది 78.48 బిలియన్లు కాగా, దాదాపు ఏడేళ్లలోనే 50 శాతం పైగా ఉత్పత్తి పెరిగింది. గుడ్ల ఉత్పత్తిలో దేశంలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర తర్వాత స్థానాల్లో ఉన్నాయి. జాతీయ పోషకాహార సంస్థ నివేదిక ప్రకారం సగటున 181 గుడ్లు చొప్పున ఏడాదికి ఒక్కొక్కరు స్వీకరించాల్సి ఉంది. ఈ వినియోగంలో తెలంగాణాది అగ్రస్థానం. అయితే జాతీయ సగటు మాత్రం ఏడాదికి ఒక్కొక్కరు 91 గుడ్లుగా ఉందని ఆ నివేదిక చెబుతోంది.

## కోవిడ్ -19 తర్వాత పెరిగిన వినియోగం

కోవిడ్ - 19 ప్రభావం తర్వాత గుడ్డు వినియోగంపై ముఖ్యంగా భారత ప్రజల్లో చైతన్యం పెరిగి వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉడికించిన కోడిగుడ్లు తినడం అత్యధిక ప్రాంతాల్లో అలవాటు. కోడిగుడ్డు సాధారణంగా 65 గ్రాముల బరువు ఉంటుంది. ఉడికించిన గుడ్డులో పొటాషియం, ఐరన్, జింక్, విటమిన్-ఇ పుష్కలంగా ఉంటాయి. ఒక గుడ్డు నుంచి 6.29 గ్రాముల ప్రోటీన్తో పాటుగా 78 క్యాలరీలు అందుతాయని పరిశోధనల్లో తేలింది. గుడ్డులో మాంసకృత్తులు సమృద్ధిగా ఉండడం వల్ల మనిషి ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు దోహదపడుతుంది. ముఖ్యంగా కండర నిర్మాణానికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతిరోజూ ఒక ఉడికించిన గుడ్డును తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి అందుతుంది. క్యాన్సర్లు, గుండె పోటును దూరం చేసే గుడ్డు వినియోగంపై ప్రజల్లో ఇంకా చైతన్యం పెరగాల్సి ఉంది.

## గుడ్డువల్ల కలిగే ప్రయోజనాలేమిటి?

గుడ్డు తింటే ఐ సైట్, శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డులో విటమిన్-ఎ ప్రధానమైన పోషకం. కంటి చూపు మందగించడం వంటి సమస్య లను అధిగమించేలా గుడ్డులో ఉండే జింక్, సెలీని యం, విటమిన్-ఇ వంటివి తోడ్పడతాయి. విటమిన్-డీ కూడా గుడ్డులో పుష్కలంగా ఉంటుంది. శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోక పోవటం వల్ల ప్రస్తుతం అత్యధికులు విటమిన్-డీ లోపంతో బాధపడుతున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు గుడ్డు మేలు చేస్తుంది. కోడిగుడ్డు లో ఉండే అమైనో ఆమ్లాలు అధికంగా శారీరక శ్రమ చేసిన వారు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఉపయోగ పడతాయి. కాలేయ జబ్బులు, ధమనులు, నాడీ సమ స్యలు ఎదురుకాకుండా చూసేందుకు గుడ్డులో ఉన్న కోలిన్ పనిచేస్తుంది. గర్భిణులకు కాల్షియం అందించేందుకు గుడ్డు తినడం అవసరం.

## గుడ్డుపౌడర్‌కు భారత్ మార్కెట్‌లో గిరాకీ!

భారతదేశ గుడ్డు పౌడర్ మార్కెట్ ప్రధానంగా పెరుగుతున్న ఆరోగ్య స్పృహతో ముందుకు సాగుతోంది. వినియోగదారులను కార్బోహైడ్రేట్-రిచ్ నుండి ప్రోటీన్-రిచ్ డైట్ వైపు మళ్లించేలా ప్రోత్సహిస్తోంది. అంతేగాక జీవనశైలిని మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంపొందించే మార్గంగా కూడా ఉప యోగపడతోంది. ఈ పరిస్థితులన్నీ గుడ్డు పొడికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. గుడ్డు పొడి దాని భౌతిక రూపం కారణంగా ఉపయోగించడానికి చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేకాకుండా గుడ్డు పొడి ఆరోగ్య సప్లిమెంటుగా,వివిధ చర్మ, కేశసంరక్షణ ఉత్పత్తులలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇది సాధా రణ గుడ్ల మాదిరిగానే అంతే మొత్తంలో ప్రోటీన్లను కలిగి ఉంటుంది. కొలెస్ట్రాల్, కొవ్వులలో తక్కువగా ఉంటుంది. పౌడర్ చేసిన గుడ్డు గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేసినా లేదా చల్లని వాతావరణంలో ఉంచినా దాదాపు 5 నుండి 10 సంవత్సరాల వరకు నిల్వ ఉంటాయి. గుడ్డు పొడిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేయడం చాలా సులభం. భారతదేశ గుడ్డు పౌడర్ మార్కెట్ 2021-26 మధ్య కాలంలో స్థిరమైన వృద్ధిని సాధిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేశాయి.

## గుడ్డు ఎవరు తినాలి?

పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆరు నెలల వయసున్న శిశువుల నుంచి వృద్ధుల వరకూ ప్రతీ ఒక్కరూ గుడ్డు తినొచ్చు. గుడ్డు జీర్ణం కావడానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి తీవ్ర అనారోగ్య సమస్యలున్న వారు వైద్యుల సలహాను అను సరించి తీసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా డెంగీ, కరోనా వంటి సమస్యలతో మంచాన ఉన్న వారు తప్ప మధుమేహం, బీపీ, కిడ్నీ, కాలేయం ఎలాంటి సమస్యతో ఉన్న వారికయినా గుడ్డు తినడం వల్ల హాని కలగ దు. రోజూ ఒక గుడ్డు తినడం వల్ల సమస్య ఉండదని, శరీర అవసరాన్ని బట్టి ఎన్ని గుడ్లు తినాలనేది వైద్యుల సలహాను అనుసరించాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. గుడ్డు రోజూ తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంచుకోవడానికి, జ్ఞాపకశక్తి మెరుగయ్యేందుకు కూడా తోడ్పడుతుంది. గుడ్డులో అరుదైన లవణాలతో పాటు ఫాస్ఫరస్, అయోడిన్, సెలీనియం వంటివి కూడా శరీరానికి ఎంతో ఉపయోగ పడతాయి. ఒక గుడ్డు తినడం వల్ల 70-80 క్యాలరీలు, 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 190 గ్రాముల కొలెస్ట్రాల్ శరీరానికి అందుతాయి.

## జాతీయం
## NATIONAL NEWS

# మరో వందే భారత్ రైలు ప్రారంభం



న్యూఢిల్లీ, అక్టోబరు 13: దేశంలో మరో వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఉనా జిల్లాలో జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటికే మూడువందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఢిల్లీ నుంచి హిమాచల్ ప్రదేశ్-ఉనాలోని అంబ్ అందౌరా స్టేషన్ వరకు నడిచే నాల్గో వందే భారత్ రైళ్లను మోడీ ప్రారంభించారు.

ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లోని అందౌ రా రైల్వే స్టేషన్ మధ్య ఈ రైలు నడుస్తుంది. ఢిల్లీ-ఉనా మధ్య నడిచే రైలు వల్ల పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా వాసులకు ఉపయోగం. ఢిల్లీ లేదా ఇతర నగరాలకు వెళ్లే హరియాణా వాసులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హరియాణా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ చెప్పారు. ఈ రైలు ఉదయం 5.50 గంటలకు న్యూ ఢిల్లీ నుంచి బయలు దేరి, ఉదయం 11.05 గంటలకు అంబ్ అందౌరా స్టేషన్‌కు చేరుకుంటుంది. మళ్లీ మధ్యాహ్నం అక్కడ నుంచి బయలుదేరి 6.25 గంటలకు న్యూ ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ రైలు సేవలు బుధవారం మినహా వారానికి ఆరు రోజులు అందుబాటులో ఉంటాయి.

చెన్నై-మైసూరు మధ్య ఐదవ వందే భారత్ రైలును ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ గత నెలలో మూడో వందే భారత్ రైలును ప్రారంభించారు. గాంధీ నగర్-ముంబై మార్గంలో ఈ రైలు నడుస్తోంది. అయితే ఇది ప్రమాదానికి గురి కావడంతో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే దానికి మరమ్మతులుచేసి ట్రాక్‌మీద ఎక్కించారు.



### గుజరాత్ ఆప్ చీఫ్‌ను అదుపులోకి తీసుకుని

## వదిలివేసి ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ,అక్టోబరు 13: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) గుజరాత్ అధ్యక్షులు గోపాల్ ఇతాలియను ఢిల్లీ పోలీసులు గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి సరితా విహార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రధాని నరేంద్ర మోదీని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన వీడియోకు సంబంధించి ఎన్‌సీడబ్ల్యూ ఆయనకు సమన్లు జారీ చేసింది. దాంతో గోపాల్ ఎన్‌సీడబ్ల్యూ కార్యాలయం వద్దకు వచ్చారు. తమ కార్యాలయం వెలుపల గొడవ జరుగుతోందని ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్ రేఖా శర్మ ట్వీట్ చేసిన అనంతరం ఆయనను ఢిల్లీ పోలీసులు నిర్బంధించారు. ల

విచారణ తరువాత సాయంత్రం 5.15 గంటల ప్రాంతంలో పోలీసులు ఆయనను వదిలిపెట్టారు. తనను జైలులో పెడతామని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ హెచ్చరిస్తోందని, పటేల్ వర్గీయులను జైళ్లలో నిర్బంధించడం కన్నా మోదీ ప్రభుత్వం ఇంకేం ఇస్తుందని గోపాల్ వ్యాఖ్యానించారు. పటేల్ వర్గాన్ని బీజేపీ ద్వేషిస్తోందని, తాను సర్దార్ పటేల్ సంతతికి చెందిన వాడినని, జైళ్లకు భయపడనని అన్నారు. "గుజరాత్ ప్రజల నుంచి విపరీతమైన ఒత్తిడి రావడంతో పోలీసులు అతనిని విడుదల చేయాల్సి వచ్చింది. గుజరాత్ ప్రజలు గెలిచారు" అని గోపాల్ విడుదలైన తర్వాత కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

## ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కే అత్యాచార బెదిరింపులు

### సైబర్ క్రైమ్ పోలీసులకు స్వాతి మళివాల్ ఫిర్యాదు



న్యూఢిల్లీ, అక్టోబరు 13: ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మళివాల్‌కే అత్యాచార బెదిరింపులు వచ్చాయి. మహిళలు, బాలికలపై జరిగే అరాచకాలు, అన్యాయాల విషయంలో పోరాడే మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కే ఇటువంటి బెదిరింపులు రావడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. హిందీ బిగ్ బాస్ రియాల్టీ షో కంటెస్టెంట్, వివాదాస్పద దర్శకుడు సాజిద్ ఖాన్‌ను షో నుంచి తొలగించాలని స్వాతి కోరినప్పటి నుంచి ఆమెకు అత్యాచారం చేస్తామని సామాజిక మాధ్యమాల ద్వారా బెదిరింపులు వస్తున్నాయి. సాజిద్ ఖాన్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని మీటూ ఉద్యమం సమయంలో ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సాజిద్‌ను బిగ్‌బాస్‌షో నుంచి తొలగించాలని కేంద్ర ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు స్వాతి సోమవారం లేఖ రాశారు. దాదాపు పది మంది నటీమణులు సాజిద్ ఖాన్‌పై లైంగిక ఆరోపణలు చేసినట్లు తెలిపారు. దీంతో 2018లో ఇండియన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి ఆయనను ఏడాదిపాటు సస్పెండ్ చేసినట్లు ఆ లేఖలో రాశారు. హౌస్ ఫుల్ 4, హమ్‌షకల్స్ సినిమాల్లో అవకాశం ఇవ్వాలంటే దుస్తులు విప్పి చూపించాలని కొందరు మైనర్లను ఆడిషన్ల సమయంలో అడిగినట్లు పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని బిగ్‌బాస్ షోలోకి ఎలా తీసుకుంటారని ఆమె ప్రశ్నించారు. ఆ తరువాత హౌస్‌ఫుల్ 4 సినిమా దర్శకుడిగా వైదొలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దీంతో ఆమె ఢిల్లీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. తనను బెదరించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని, వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.

మీటూ బాధితులకు అండగా ఉంటున్నందుకు తనకు ఇటువంటి బెదిరింపులు వస్తున్నాయని స్వాతి మీడియాకు చెప్పారు. ఈ విషయమై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి క్రిమినల్స్ ను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ అయిన తనకే ఇలాంటి బెదిరింపులు వస్తే, మీటూ ఉద్యమంలో గొంతుకను వినిపించిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు.వినోద పరిశ్రమలో తమ పలుకుబడిని ఉపయోగించుకుని మహిళల పట్లఅనుచితంగా వ్యవహరించే పురుషులను వదిలి పెట్టకూడదని స్వాతి అన్నారు.






# సరిహద్దుల్లో ఉత్తర కొరియా విమానాలు

## అప్రమత్తమైన దక్షిణ కొరియా

సౌత్ కొరియా: తమ సరిహద్దుకు సమీపంలో ఉత్తర కొరియా యుద్ధ విమానాలను సంచరించడంతో దక్షిణ కొరియా ఉలిక్కిపడింది. దాదాపు డజను ఉత్తర కొరియా యుద్ధ విమానాలు దక్షిణ సరిహద్దుకు దగ్గరగా వెళ్లాయని యోన్‌హాప్ వార్తాసంస్థ పేర్కొంది. ఉత్తర కొరియా మిలటరీ సముద్రం వైపు బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని దక్షిణ సైనికులను ఉటంకిస్తూ యోన్‌హాప్ శుక్రవారం తెలిపింది. దాదాపు డజను ఉత్తర కొరియా యుద్ధ విమానాలు దక్షిణ సరిహద్దుకు దగ్గరగా వెళ్లాయని యోన్‌హాప్ పేర్కొంది. దీనికి ప్రతిస్పందనగా సియోల్ జెట్‌లను సంసిద్ధం చేసింది.

ప్యోంగ్యాంగ్ ఆయుధాల పరీక్షల కారణంగా ద్వీపకల్పంలో పెరుగుతున్న సైనిక ఉద్రిక్తతల మధ్య ఈ సంఘటన జరిగింది. ఒక వారంలో యుద్ధ విమానాలు పాల్గొన్న రెండవ సంఘటన ఇది. యోన్‌హాప్ ఉదహరించిన దక్షిణాది జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ కథనం ప్రకారం గూఢచార రేఖను దాటి స్థానిక కాలమానం ప్రకారం గురువారం రాత్రి 10:30, శుక్రవారం ఉదయం 0:20 గంటల మధ్య ఇంటర్-కొరియా సరిహద్దుకు ఉత్తరంగా 25 కిలోమీటర్ల దూరంలో ఎగురుతున్న 10 విమానాలను గుర్తించామని తెలిపారు.

ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ మీడియా ప్రకారం ప్యోంగ్యాంగ్ బుధవారం ఒక జత సుదూర వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణులను పరీక్షించిన కొద్దిసేపటికే ఈ చర్యకు ఉపక్రమించినట్లు పేర్కొన్నారు.

ప్యోంగ్యాంగ్ తన ఇటీవలి క్షిపణి పరీక్షలను దక్షిణ కొరియా అంతటా విమానాశ్రయాలు, సైనిక సౌకర్యాలను అనుకరించే వ్యూహాత్మక అణు కసరత్తుగా అభివర్ణించింది.



# 17 మందిని హతమార్చిన హైస్కూల్ షూటర్‌కి పెరోల్ లేని జీవితఖైదు

వాషింగ్టన్: తాను విద్యనభ్యసించిన ఫ్లోరిడా ఉన్నత పాఠశాలలో 17 మందిని కాల్చి చంపిన నికోలస్ క్రజ్‌కు మరణశిక్షను యుఎస్ జ్యూరీ గురువారం తిరస్కరించింది. అయితే అతనికి పెరోల్‌కి అవకాశం లేకుండా జీవిత ఖైదు విధించింది. ఫ్లోరిడాలోని పార్క్ ల్యాండ్‌లోని మార్జోరీ స్టోన్‌మ్యాన్ డగ్లస్ హైస్కూల్‌లో ఫిబ్రవరి 2018లో 14 మంది విద్యార్థులు, ముగ్గురు సిబ్బందిని హత్య చేసినందుకు జ్యూరీ తాజాగా శిక్ష ఖరారు చేసింది. మరణశిక్ష అమలుచేయాలంటే జ్యూరీలో ఏకాభిప్రాయం అవసరం. 12 మంది న్యాయమూర్తుల్లో కనీసం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉరిశిక్షను సమర్థించలేదు. జ్యూరీ న్యాయమూర్తి తీర్పు చదువుతున్నపుడు క్రజ్ డిఫెన్స్ టేబుల్ వైపు భావాలు లేకుండా చూస్తూ ఉండగా, పబ్లిక్ గ్యాలరీలో ఉన్న అనేక మంది బాధితుల బంధువులు అవిశ్వాసంతో తలలు ఊపారు.

క్రజ్ గత సంవత్సరం వాలెంటైన్స్ డే నాడు హత్యా నేరాన్ని అంగీకరించాడు. బాధితుల తరపు న్యాయవాదులు మూడు నెలల పెనాల్టీ విచారణలో అతడికి తగిన శిక్ష మరణమే అని వాదించారు. క్రజ్ తరఫు న్యాయవాది మెలిసా మెక్‌నీల్ తమ వాదనలు విన్పిస్తూ క్రజ్ మెదడు దెబ్బతిన్న మానసిక రోగి అని, అతడిపై దయ చూపాలని జ్యూరీలను కోరారు.

# ఖేర్సన్ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవచ్చు

## రష్యా మద్దతు పాలనా విభాగాధిపతి సాల్టో

మాస్కో: ఉక్రెయిన్ లోని ఖేర్సన్ ప్రాంతంలో ప్రజలు వారు కోరుకుంటే క్షిపణి దెబ్బల నుండి తమను తాము రక్షించుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవాలని మేము సూచించామని రష్యా మద్దతు పరిపాలనా విభాగం అధిపతి వ్లాదిమిర్ సాల్డో తెలిపారు. ఉక్రెయిన్ దక్షిణ ఖేర్సన్ ప్రాంతాన్నిస్వాధీనం చేసుకున్నట్లు రష్యా ఇదివరకే తెలిపింది. ఉక్రెయిన్ ఎదురుదాడి పురోగమిస్తున్నదనే సంకేతంతో ఈ ప్రాంతం నుండి పౌరులను వెళ్లిపోవాలని రష్యా సూచించింది. రష్యా నాయకత్వం తరపున ఈ పనిని నిర్వహించడానికి సహాయం చేయాలని నేను మిమ్మల్ని అడుగుతున్నానని సాల్టో తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న రాకెట్ దాడులతో తీవ్రమైన నష్టాన్ని తెస్తోంది.

ఖేర్సన్ ప్రాంతంలో ఐదు స్థావరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కీవ్ చెప్పిన ఒక రోజు రష్యా నుంచి తాజా ప్రకటన వెలువడింది. గత వారం ఉక్రెయిన్ దక్షిణాన తన ఎదురుదాడిని ప్రకటించింది. ఒక వారంలోపు ఖేర్సన్‌లో 400 చదరపు కిలోమీటర్లు (155 మైళ్ళు) తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాల్లో కెర్సన్ ఒకటి. దీనిని మాస్కో ఇటీవల స్వాధీనం చేసుకుంది.

ఫిబ్రవరి 24న క్రెమ్లిన్ తన దాడిని ప్రారంభించిన తర్వాత, మాస్కోలో విలీనమైన క్రిమియాకు సమీపంలో ఉన్న ఖేర్సన్ నగరం రష్యా బలగాలు చేజిక్కించుకున్న మొదటి ప్రధాన ఉక్రేనియన్ నగరం.



# గిరిజనలను మోసం చేసిన వంచకుడు జగన్‌రెడ్డి

● బొరంగం శ్రీనివాసులు మండిపాటు



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 13: గిరిజనులకు తెలుగుదేశం పార్టీ అందించిన సేవలు ఇంతవరకు ఎవరూ చేయలేదని, ఎన్టీఆర్, చంద్రబాబు ఇద్దరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏజన్సీ ప్రాంతాలను ఐటిడిఏల ద్వారా గిరిజన గ్రామలను అభివృద్ధి పథంలో నడిపారనీ, ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ఎప్పుడు వెనకలేదని, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా లోన్లు అందించటమే కాకుండా గిరిజన యువతి, యువకులకు ఉద్యోగాల కల్పన కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గిరిజన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దొన్ను దొర, రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దారా నాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, మన్నువర్ నాయక్, విజయ్ కుమార్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ టీడీపీ హయాంలో గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగేదని, కానీ ఇప్పుడు ఉన్న పాలకుడు జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో నేను గిరిజనులను ఉద్ధరిస్తాను, అభివృద్ధి చేస్తాను అని చెప్పి, అధికారంలోకి వచ్చాక గిరిజన జీవితాలను అంధకారంలోకి నెట్టేశారనీ మండిపడ్డారు. ప్రతి గిరిజన కుటుంబానికి జగన్ రెడ్డి పాలన వలన జరుగుతున్న నష్టాన్ని వివరించి అందరూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని అన్నారు. సున్నం నాగేశ్వరరావు, మడకం రామ క్రిష్ణ, గొంది నాగేశ్వరరావు, మడకం లక్ష్మి, జారం చాంది నీ విద్యా సాగరిక, మొడియం సూర్య చంద్రం, మొడియం సింగరాజు, తెల్లం వెంకటేశ్వర రావు, మిర్తివాడ సుబ్రహ్మణ్యం, తుర్రం శ్రీను, కుంజా భద్రం, చిరవల్లి సర్పంచ్‌పాయం సత్యనారాయణ, అర్జునుడు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

● టీడీపీ శ్రేణులకు దామచర్ల జనార్థన్ పిలుపు



ఒంగోలు (చైతన్యరథం) అక్టోబర్ 13: ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఒంగోలు నియోజకవర్గ టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ నందు ఒంగోలు నియోజకవర్గానికి చెందిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లు మరియు పార్టీ ముఖ్య నాయుకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఇన్‌ఛార్జ్ కూడా తమ పరిధిలోని ఓటర్ జాబితాను పరిశీలించాలని కోరారు. ఎన్నికల్లో ప్రజలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రతి ఒక్కరూ చర్య తీసుకోవాలన్నారు. ఓట్ల మార్పులు చేర్పులను సైతం వేగవంతం చేయాలని కోరారు. అలాగే తూర్పు రాయలసీమ, నెల్లూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమ పరిధిలో డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేసుకునే విధంగా పనిచేయాలని కోరారు. ఆర్‌టీఎస్ గ్రూపుల గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్క పార్టీ నాయకులు, ఇన్చార్జ్‌లు, కార్యకర్తలు సోషల్ మీడియాని ఉపయోగించుకుని వైసిపి చేస్తున్నా అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. వైసిపి నాయకులు సాగిస్తున్న అవినీతిపై ప్రజలకు పార్టీ నాయకులు మరియు ఇన్‌ఛార్జీలు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, పార్టీ పరిశీలకులు సుబ్రమణ్యం, రాజశేఖర్, ఆర్‌టీఎస్ ట్రైనర్ సంజయ్ శర్మ, రాష్ట్ర కమిటీ నాయుకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, నియోజకవర్గ, పట్టణ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవా?

● ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో 41వ రోజు ప్రజా చైతన్య యాత్ర



ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్ 13: ఏలూరు నగరంలో కొనసాగుతున్న గడపగడపకు కార్యక్రమంలో ప్రచార ఆర్భాటం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కానరావడం లేదని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి విమర్శించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన ప్రజా చైతన్యం పేరుతో చేపట్టిన పాదయాత్ర గురువారం స్థానిక 6వ డివిజన్‌లోని సుంకరివారితోట కనకదుర్గమ్మ గుడి దగ్గర నుండి ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా వీలులేకుండా సొంత డబ్బా కొట్టుకుంటూ అరచేతిలో వైకుంఠం చూపుతూ ప్రజాప్రతినిధులు గడపగడపకులో వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందన్నారు. నగరంలో గడిచిన మూడున్నరేళ్ళ ఎటువంటి అభివృద్ధి చేయకపోయినా చేసినట్లు ప్రజల్లో భ్రమ కల్పిస్తూ, పార్టీ శ్రేణులతో హడావిడి చేస్తూ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత బయటపడకుండా నానా తంటాలు పడుతున్నారని బడేటి చంటి ఎద్దేవా చేశారు. ఎంత హడావిడి చేసినా రానున్న ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది: ధూళిపాళ్ళ



పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 13: జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిరసనగా చేబ్రోలు మండలం శుద్దపల్లి గ్రామ తెలుగుదేశంపార్టీ చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌రెడ్డి హయంలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజల్ని పీక్కుతింటూ పరిపాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెలు ప్రగతి టీడీపీతోనే సాధ్యమని మూడేళ్లుగా గ్రామాల్లో పల్లెల్లో దళిత వాడల్లో కనీసం లక్ష రూపాయల వెచ్చించి ఒక్క అభివృద్ధి కార్యక్రమము చేసిన దాఖలాలు లేవన్నారు. వైసిపి నాయకులు గ్రామాల్లో అక్రమ మైనింగ్ చేస్తూ రోడ్లన్నీ నాశనం చేస్తున్నారని, పేదలు ఈ మూడేళ్లలో ఆర్థికంగా చితికి పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, పొన్నూరు మండలం, చేబ్రోలు మండలం టిడిపి నాయకులు శుద్దపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనంతను ముంచెత్తిన వరద

- భారీ వర్షాలకు జలదిగ్బంధంలో చిక్కుకున్న అనంతపురం
- వరద నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులు
- ప్రజలకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలి
- ప్రభుత్వానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విజ్ఞప్తి





అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 12: గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఉమ్మడి అనంతపురం జిల్లా తడిసి ముద్దయ్యింది. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాలను వరద నీరు చుట్టేసింది. ప్రధాన వాగులు, చెరువులు పొంగి రోడ్లపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. నడిమివంక వాగుకు వరద ఉధృతి కొనసాగుతోంది. నడిమివంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత సుమారు వెయ్యిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బుక్కరాయసముద్రం వద్ద పండమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పండమేరు వాగు ఉధృతికి అనంతపురం - తాడిపత్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహంలో వాహనాలు వెళ్లకుండా పోలీసులు నియంత్రించారు.

### రాయదుర్గంలో లోతట్లు ప్రాంతాలు జలమయం

రాయదుర్గంలోని పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాయదుర్గంలో వరద ప్రవాహానికి కార్లు, ద్విచక్రవాహనాలు దెబ్బతిన్నాయి. రాయదుర్గంలో రామస్వామినగర్, మధు టాకీస్ ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రాయదుర్గంలో ఇళ్లలోకి పెద్ద చేపలు కొట్టుకొచ్చాయి. కణేకల్ రోడ్డులో భారీ వృక్షం నేల వాలింది. గుత్తి, ఉరవకొండలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరపి లేని వర్షం కురుస్తోంది. బొమ్మనహాల్ మండలంలో వేదవతి హగరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వేదవతి హగరి నది ఉధృతికి కాలనీలు, పంటపొలాలు జలమయమయ్యాయి. ముంపు బాధితుల కోసం అనంతపురంలో 5 చోట్ల పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. బాధితులకు ఆర్డీటీ, ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థలు ఆహారాన్ని అందిస్తున్నాయి. పెద్దపప్పూరు మండలంలో వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చాగల్లు జలాశయం 5 గేట్లు ఎత్తి 13 వేల క్యూసెక్కులు పెన్నానదికి విడుదల చేస్తున్నారు. చిత్రావతి జలాశయం 3 గేట్ల ద్వారా 3600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

### పలువు చెరువులకు పోటెత్తిన వరద

అనంతపురం గ్రామీణం కాటిగానికాలవ గ్రామాన్ని వరద ముంచెత్తింది. కాటిగానికాలవ గ్రామంలోని చెరువుకు వరద పోటెత్తింది. దీంతో స్థానికుల భయాందోళన చెందుతున్నారు. గ్రామంలోని వరద నీటిని బయటకు తోడేందుకు యంత్రాలతో అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాటిగానికాలవ వరద ప్రవాహం అనంతపురంలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో కురిసిన వర్షానికి కొట్నూరు చెరువు మరువ పారుతోంది. జిల్లాలో కురిసే వర్షాలతోపాటు... ఎగువ కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకి రోడ్లపై నుంచి నీరు ప్రవహిస్తోంది. హిందూపురం - అనంతపురం ప్రధాన రహదారిపై నుంచి వరద ప్రవహిస్తుడటంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు నీటి ప్రవాహంలో పడి కొట్టుకుపోతుండగా స్థానికులు రక్షించారు. వాహన రాకపోకలను నిలిపేసి స్థానికులకు రక్షణ కల్పించాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

### వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి: చంద్రబాబునాయుడు

అనంతపురంలో వరదల్లో చిక్కుకున్న బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు అనంతపురం జలదిగ్బంధంలో చిక్కుకుందని, వరద నీటితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బాధిత ప్రజలకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

### సహాయక చర్యలు ముమ్మరం చేసిన టీడీపీ

వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజల్ని స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, సహాయక చర్యలు ముమ్మరం చేశారు. వరద నీరు ఇళ్లలోకి చేరుకోవడంతో అనేక మంది ముంపులోనే కాలం వెల్లదీస్తున్నారు. ఒక వైపు విద్యుత్ సరఫరా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసరాలు కోసం కూడా బయటకు రాలేని పరిస్థితి ఉంది. దీనిపై ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులు ముందుకొచ్చి సహాయక చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు త్రాగునీరు, బియ్యం, కూరగాయాలు, పాలు, నిత్యావసర వస్తులు అందజేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని, బాధితుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ఎవరైనా రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే

- గుండ అప్పల సూర్యనారాయణ వెల్లడి



శ్రీకాకుళం (చైతన్యరథం) అక్టోబర్ 13: ప్రభుత్వంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ పాలక ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందేనని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమరావతి రాజధాని విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్ధించడంతో స్వయంగా ప్రధానమంత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందినే విషయం అందరికి తెలిసిందేనన్నారు. అమరావతి రైతులు ప్రాథమిక హక్కుల్ని హైకోర్టు సమర్థిస్తూ తీర్పు ఇవ్వడం జరిగితే ప్రభుత్వం సుప్రీంకోర్టు కూడా వెళ్లడం జరిగిందని, అటువంటి సందర్భంలో మంత్రులు ప్రాంతీయతత్వాన్ని, కులతత్వాన్ని రేపుతూ ప్రజల్ని రెచ్చగొడుతూ మాట్లాడటం సరైంది కాదన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉంటామని మూడు రాజధానులు విషయం తెరపై తీసుకువచ్చి ఈ ప్రక్రియ అభివృద్ధికి సాధించడానికి తగిన చర్య అని అంటున్నా ధర్మాన ప్రసాదరావు ఉత్తరాంధ్రలో అతి వెనకబడిన ప్రాంతం శ్రీకాకుళం ఎగ్జిక్యూటివ్ రాజధాని కావాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదో చెప్పాలన్నారు. అభివృద్ధిని వికేంద్రీకరణ చేస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో వృద్ధి చెందుతోందని, కానీ నేడు జగన్ అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభాకర్ చౌదరి పర్యటన



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 13: అనంతపురం నగరంలో రెండో రోజు వరద ఉధృతి కొనసాగుతోంది. ఏకధాటిగా కుండపోత వర్షం కురుస్తోంది. దీంతో నగర శివారులోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. నగరంలోని ఐదు కాలనీల్లో వరద నీరు నిండిపోయింది. ఇళ్లన్నీ వరద నీటిలో మునిగడంతో బాధితులు సర్వం కోల్పోయారు. బాధితుల్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి పరామర్శించారు. బాధితులకు భోజనం ప్యాకేట్లు అందజేశారు.

# దారపనేని నరేంద్ర అరెస్టు అప్రజాస్వామికం

**● జీవీ ఆంజనేయులు ఆగ్రహం**



విసుకొండ (చైతన్యరథం) అక్టోబర్: టీడీపీ మీడియా సమన్వయకర్త దారపనేని నరేంద్ర కుమార్‌ను సిఐడి పోలీసులు బుధవారం అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన సాగుతుందని నిజాన్ని ప్రశ్నిస్తే జీర్ణించుకోలేని దుష్ట వైసిపి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, దాడులు, దుర్మార్గాలకు పాల్పడుతూ రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కుతుందన్నారు. రాష్ట్రంలో అప్రజా స్వామీక విధానాలను వైసీపీ ప్రభుత్వం అవలంబించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. వాస్తవం లేకుంటే గన్నవరం విమానాశ్రయంలో బంగారం స్మగ్లింగ్ ఎలా వెలుగులోకి వచ్చిందని, స్మగ్లర్లు ఉన్నారు కాబట్టే ప్రచారం నడిచిందన్నారు. స్మగ్లింగ్‌ను నియంత్రించాల్సిన ప్రభుత్వం వాస్తవాలను ప్రశ్నిస్తున్న వారిపై గొంతునొక్కి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టుల వల్ల వైసీపీ చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ, స్మగ్లింగ్లు కప్పిపుచ్చుకోవాలనుకోవడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన నరేంద్రను సీఐడీ పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రైతాంగ సమస్యలపై నిరసనకు మండలి బుద్ధప్రసాద్ పిలుపు



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 13: కోడూరు మండలంలో ముంపుకు గురైన పంట పొలాలకు సంబంధించిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. డ్రైనేజీ పనులలో జరిగిన అవినీతి కారణంగానే కోడూరు మండలంలోని 14,15,16,17,18 నంబర్ల కాలువల కింద ఉన్న పంట భూములలో మురుగు నీరు బయటకు పోక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై వెంటనే విచారణ జరిపించాలని బుద్ధప్రసాద్ కోరారు. కాంట్రాక్టర్ల లబ్ధి కోసం తప్ప రైతుల ప్రయోజనం కోసం పనులు జరగడం లేదని, దీనిపై శుక్రవారం కోడూరులో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నామని, అనంతరం కోడూరు ప్రధాన సెంటర్లో రైతాంగ సమస్యలపై బహిరంగ సభ ఏర్పాటుచేయనున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు.

# పెన్నా నదిపై వంతెనను పునరుద్ధరించండి

**● అధికారులకు దేవగుడి భూపేష్‌రెడ్డి వినతి**



జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 13: జమ్మలమడుగు ముద్దనూరు ప్రధాన రహదారిలో గల పెన్నా నది వంతెన తెగిపోవడంతో గత నెల రోజుల నుంచి పెన్నా నదికి ముద్దనూరు వైపుగల గూడెంచెరువు, రాజీవ్ నగర్ కాలనీ, పొన్నతోట, సర్వోజి కొట్టాల, అనంతగిరి, అంబవరం, పి.బొమ్మేపల్లి, గండికోట, జి.కొట్టాలపల్లి, సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు, కొత్తగుంటపల్లి, చిటిమిటి చింతల (పాటి) గ్రామాల ప్రజలు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారని, ఆ గ్రామాల ప్రజలు మైలవరం కట్ట వరకు వచ్చి గేట్ల మీద నడుచుకొని మళ్లీ కింది నుంచి మైలవరం ఆటోలలో జమ్మలమడుగుకు రావాల్సి వస్తోందని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి స్థానిక ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెన్నా నది వంతెన తెగిపోవడంతో ప్రజలు చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును అధికంగా వెచ్చించాల్సిన వస్తోందని, 20 రూపాయాలతో జమ్మలమడుగు చేరుకునే ప్రజలు ప్రస్తుతం 60 నుంచి 70 రూపాయాలు ఖర్చు అధికంగా వస్తుందన్నారు. ఇటీవల వర్షాలకు కారణంగా మైలవరం జలాశయం నుంచి పెన్నా నదిలోకి నీరు విడుదల చేయడంతో లోతట్టు ప్రాంత ప్రజలు ముంపుకు గురౌతున్నారని, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నతోట శ్రీనివాసులు, రాయల్ కిరణ్, జిల్లా ముస్లిం మైనార్టీకార్యదర్శి రఫీ, కడప పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున, చిన్న, నవీన్ రాయల్, బూసి రెడ్డి,కొండారెడ్డి, మల్లారెడ్డి, మద్దకం భాస్కర్, రాజారెడ్డి, వెంకట కృష్ణ, అలీ, నెల్సన్ కుమార్, మహబూబ్ బాషా, సుధీర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టమాటా రైతులకు రూ.50 వేలు పరిహారమందించాలి

**● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాదినేని ఉమామహేశ్వరనాయుడు**



కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 13: కళ్యాణదుర్గం వ్యవసాయ సబ్ డివిజన్లో అధిక వర్షాలకు నష్టపోయిన ప్రతి టమాటో రైతును ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం ప్రాంతంలోని టమాటా పంట వేసిన రైతుల్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రాయదుర్గం-కళ్యాణదుర్గం ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎడతెరిపి లేకుండా నిత్యం కురుస్తున్న వర్షాలతో ఈ ప్రాంతంలో సాగుచేసిన 20 వేల ఎకరాలకు పైగా టమాటా పంట పూర్తిగా దెబ్బతిందని, ఏమాత్రం మార్కెట్ చేసుకోకుండా రైతులు పొలాల్లోనే వదిలివేసారని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకునేవారమని ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం రైతులను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 20వేల ఎకరాలకు పైగా రైతుల టమాటా సాగు చేశారని ఎకరానికి రూ.50 వేల నుంచి లక్ష వరకు పెట్టుబడి పెట్టారని అధిక వర్షాల కారణంగా పండిన పంటంతా పొలాల్లోనే కుళ్లిపోయిందన్నారు. పంట దిగుబడి చేతికిరాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా స్థానిక మంత్రి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నష్టపోయిన రైతులకు రూ.50 వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి మాధినేని ఉమామహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దారపనేని కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన తెనాలి శ్రావణ్‌కుమార్



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 13: రాష్ట్ర టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను గత బుధవారం సిఐడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని ఖండిస్తూ గురువారం గుంటూరులోని నరేంద్ర ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని టీడీపీ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పరామర్శించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలి

● నూజివీడులో మన ఇంటికి, మన ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 13: జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చేపట్టిన మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమం గురువారం పట్టణంలోని 17,18వ వార్డులో నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలనపై ప్రతి ఒక్కరూ తిరగబడాలని, జగన్ వైఫల్యాలు ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లి శెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్, వీర కుమార్, 17 వార్డ్ కౌన్సిలర్ దాసరి స్వామి, చలమాల కిరణ్, వార్డు ప్రెసిడెంట్ శీలం పద్మ, సెక్రటరీ మారగాని జగన్, కంచర్ల నాగభూషణం, పేట లక్ష్మయ్య, ముక్కు ప్రసాద్, చిట్టుమూరి విజయకుమార్, సాయి, సుబ్బారావు, కొనతం మారయ్య బాబు, కంచర్ల రామారావు, ఒరుగు గోపి, మందపాటి నాని, సీతారామయ్య, వలసపల్లి కుమారస్వామి, ఎర్రం శెట్టి ప్రసాద్, దాసరి పంగిడేశ్వరరావు, నల్లిబోయిన కోటేశ్వరరావు, రంగారావు మల్లయ్య స్వామి, గొల్లు దుర్గాదేవి, మాజీ కౌన్సిలర్లు పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, కౌన్సిలర్ వేమూరి కృష్ణారావు, యార్లగడ్డ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, ఏలూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సుభాని, నియోజకవర్గం టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు తట్టుకోళ్ల శివ నాగరాజు, గోళ్ళ చింతలు, వజీర్, రాయి రంగారావు, షేక్ మునాఫ్, కోలుసు శివ, కాటూరి దుర్గ ప్రసాద్, షేక్ జిలాని, లాగు కుమార్ బాబు, లాల్ సాహెబ్, తురక మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, మహమ్మద్ హుస్సేన్, తల్లి బోయిన వెంకటేష్, కృష్ణ, పందేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● శ్రేణులకు నిమ్మక జయకృష్ణ పిలుపు



పాలకొండ (చైతన్యరథం) అక్టోబర్ 13: వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయకృష్ణ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యూనిట్ ఇన్‌ఛార్జ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామ గ్రామాన వేగవంతం చేయాలని, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కోసం 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని ఓటర్ జాబితాలో చేర్చాలన్నారు. 2023లో జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష, మండల అధ్యక్షుడు గండి రామినాయుడు, ప్రధానకార్యదర్శి కోడి శ్రీహరి, చేబోతుల మన్మథరావు, టీఎన్‌టీయూసీ నివర్తి, శశి,మాజీ సర్పంచ్ కోట సంగం నాయుడు, మండల యువత ఎస్సీసెల్ అధ్యక్షులు సిరిపురపు జగదీష్, సురవన్న సుందరరావు, మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం వెంటనే చేపట్టాలి

● పలమనేరులో శ్రేణులకు అమరనాథ్‌రెడ్డి పిలుపు



పలమనేరు (చైతన్యరథం) అక్టోబర్ 13: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం శ్రేణులు వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి శ్రేణులకు సూచించారు. పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలం నందు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పట్టభద్రుల్ని గుర్తించి ఓటు నమోదు కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలి

● కల్లూరు ఎమ్ఈవోకు బొగ్గుల ప్రవీణ్ వినతి



కర్నూలు (చైతన్యరథం) అక్టోబర్ 13: 2023లో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ టీడీపీ అభ్యర్థిగా పోటి చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కర్నూలు టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ కోరారు. గురువారం కల్లూరు ఎమ్ఈవో శ్రీనివాసులను కలిసి పట్టభద్రుల ఓటు నమోదు ఫామ్ 18(1) పత్రాన్ని అందజేశారు. భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధికగ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి పోగుబజార్ అన్న, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు రాజశేఖర్, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత వరద బాధితులకు అండగా టీడీపీ శ్రేణులు

● 500 వందల కుటుంబాలకు ఆహారం, మంచినీరు పంపిణీ



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 13: అనంతపురం నగరంలో నీట మునిగిన ఆజాద్ నగర్ పార్వతమ్మ కాలనీ కుటుంబాలకు టీడీపీ నాయకులు బసటగా నిలిచారు. సుమారు 500 కుటుంబాలకు ఆహారం, మంచినీరు పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర నాయకులు జె.ఎల్ మురళీధర్ సహకారంతో అజాద్ నగర్ మరియు పార్వతమ్మ కాలనీ కాలనీవాసులు వరదల్లో చిక్కుకున్న వారికి భోజనం ప్యాకేట్లు అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రభుత్వం బాధితుల్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ రాష్ట్ర కాపు డైరెక్టర్ రాయల మురళి, మాజీ నగర అధ్యక్షులు బోయ కృష్ణ కుమార్, మణికంఠ వెంకటాద్రి, లోకనత్ బాబు, రాజీవ్ కాలనీకి చెందిన అనంతపురం పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి వైఎస్ జిలాన్ భాష, ప్రభాకర్ రెడ్డి, అనిల్ నాయుడు, కేశవరాయల్, ఇస్మాయిల్, పకురమ్మ, నూర్జహాన్, చల్లాఉమ, కృష్ణవేణి, నాయుడమ్మ, చంద్రమ్మ, జరీనా, వడ్డేవాని రమాదేవి, సులోచనమ్మ, వెంకటేష్, రాజు స్వామి, శిక్షావలి, అంకే గంగాద్రి, శ్రీనివాసులు, వడ్డేమని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న వర్మాస్ కావ్య ఫౌండేషన్

● పిఠాపురంలో వర్మ ఆధ్వర్యంలో ఉచిత భోజనం అందజేత



పిఠాపురం (చైతన్యరథం) అక్టోబర్ 13: పేదల ఆకలి తీర్చడమే "వర్మాస్ కావ్య ఫౌండేషన్" లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్.వీ.ఎస్.ఎన్ వర్మ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో అన్న క్యాంటీన్ ద్వారా ప్రతి గురువారం పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పేదవాడికి రాష్ట్రంలో అన్నా క్యాంటిన్ ద్వారా రూ.5.లకే భోజనం అందించడమే లక్ష్యంగా ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌ను వైసీపీ ప్రభుత్వం దురుద్దేశంతోనే రద్దు చేసిందన్నారు. పేదల నోరు కొట్టిన జగన్‌రెడ్డి... పేదవాడు ఆకలితో అలమటిస్తుంటే చూస్తూ ఉన్నారని మండిపడ్డారు. పేదవాడి కడుపు కొట్టిన వైసీపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.